ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక


ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

# సుఖ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 8 ఫిబ్రవరి 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 305 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా భారీ మెజారిటీ తో గెలిచి... సీఎం రేవంత్ రెడ్డి, సోనియాగాంధీకి గిఫ్ట్ ఇస్తా.



# చేసిన పని చెప్పుకుందాం..

## రాహుల్, ఖార్గేలతో భారీ సభలకు కాంగ్రెస్ ప్లాన్..!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 (అక్షరం న్యూస్)**

మూడు దశాబ్దాల వర్గీకరణ పోరాటానికి ముగింపు పలుకుతూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేసేందుకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది. ఈ మేరకు అసెంబ్లీలో ప్రకటన కూడా చేసింది. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమగ్ర కుల సర్వే నిర్వహించి, షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ)లో ఉప వర్గీకరణను అమలు చేసేందుకు చారిత్రాత్మక చొరవ తీసుకున్నందుకు కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీ అభినందించింది. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యకు పరిష్కారం చూపిన విషయం ప్రజలకు చేరవేసేలా కాంగ్రెస్ అధినాయకత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

ఎస్సీ వర్గీకరణపై మాజీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ నివేదిక రూపొందించింది. ఏక సభ్య కమిషన్ ఇచ్చిన రిపోర్ట్‌కు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. మూడు గ్రూపులుగా ఎస్సీ వర్గీకరణ చేస్తూ.. కేబినెట్ సబ్ కమిటీ, ఏకసభ్య కమిషన్ ఇచ్చిన ప్రతిపాదనలకు సభ్యులంతా మద్దతు తెలిపారు. గ్రూప్-1లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగాల్లో అత్యంత వెనుకబడిన 15 కులాలను చేర్చారు. వారికి ఒక శాతం రిజర్వేషన్ ప్రతిపాదించారు. గ్రూప్-2లో మాదిగలతో పాటు 18 ఉపకులాలను చేర్చారు. వీరికి 9శాతం రిజర్వేషన్ ప్రతిపాదించారు. గ్రూప్-3లో మాలలతో పాటు 26 ఉప కులాలు చేర్చారు. వీరికి 5శాతం ప్రతిపాదించారు.

## 19 మంది హైకోర్టు జడ్జిల

# ఫోన్ల ట్యాపింగ్

ఒక సుప్రీంకోర్టు జడ్జి ఫోన్‌నూ ట్యాప్ చేశారు.. హైకోర్టుకు తెలిపిన పీపీ
ప్రైవేటు న్యూస్ చానల్ ఎండీ శ్రవణ్‌కుమార్‌రావు బెయిల్‌పై ధర్మాసనం విచారణ
కేసులో ఉన్న తీవ్రత దృష్ట్యా అతనికి బెయిల్ ఇవ్వొద్దని కోరిన ప్రభుత్వ న్యాయవాది
తాను జర్నలిస్టునని, పోలీసులు పెట్టిన సెక్షన్లు తనకు వర్తించవన్న శ్రవణ్‌కుమార్
బెయిల్‌పై తీర్పు రిజర్వు.. రాధాకిషన్‌రావు ముందస్తు బెయిల్ పిటిషన్




**హైదరాబాద్, ఫిబ్రవరి 7 (అక్షరం న్యూస్):**

ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులు తీవ్రమైన నేరాలకు పాల్పడ్డారని రాష్ట్ర పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) పల్లె నాగేశ్వర్‌రావు హైకోర్టుకు తెలిపారు. తెలంగాణ హైకోర్టుకు చెందిన 19 మంది జడ్జిలు, ఒక సుప్రీంకోర్టు జడ్జి ఫోన్లను ట్యాప్ చేశారని చెప్పారు. ఈ కేసులో ఏ-6గా ఉన్న ప్రైవేట్ న్యూస్ చానల్ ఎండీ శ్రవణ్‌కుమార్‌రావుకు ఎట్టిపరిస్థితుల్లోనూ బెయిల్ ఇవ్వొద్దని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసుతో తనకెలాంటి సంబంధం లేదని, తానొక జర్నలిస్టునని, పోలీసులు పెట్టిన సెక్షన్లు తనకు వర్తించవని పేర్కొంటూ శ్రవణ్‌కుమార్‌రావు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై జస్టిస్ కె.సుజన ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా పల్లె నాగేశ్వర్‌రావు వాదనలు వినిపిస్తూ.. శ్రవణ్‌రావును తప్పించుకు తిరుగుతున్న నేరగాడిగా ప్రకటించాల్సిందిగా దిగువ కోర్టులో ఇప్పటికే పిటిషన్ దాఖలు చేశామని తెలిపారు. ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులో కీలక విషయాలు వెల్లడయ్యాయని, తెలంగాణ హైకోర్టుకు చెందిన 19 మంది జడ్జిలు,

# ఫలితాలపై ఉత్కంఠ..

## ఎగ్జిట్ పోల్స్ నిజమవుతాయా? గతంలో ఏం చెప్పాయి.. ఏ జరిగిందంటే..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 (అక్షరం న్యూస్)**

మరి కొద్ది గంటల్లోనే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. పోలింగ్ జరిగిన 70 అసెంబ్లీ స్థానాలకు శనివారం ఫలితాలు ప్రకటించనుండటంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఈనెల 5న పోలింగ్ అనంతరం మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ బీజేపీకే పట్టం కట్టాయి. 27 ఏళ్ల తర్వాత 'కమల' వికాసం తథ్యమని ఢంకా బజాయించాయి. ఢిల్లీ ప్రజలు మార్పు కోరుతున్నారని ఎగ్జిట్ పోల్స్ ఫలితాలతో స్పష్టమైందని బీజేపీ స్పందిస్తే, ఎగ్జిట్ పోల్స్



# మంత్రివర్గ విస్తరణ లేనట్లే

## పీసీసీ కార్యవర్గ కూర్పుపై రెండు, మూడు రోజుల్లో ప్రకటన
## కుల గణన సర్వేతో ముస్లిం రిజర్వేషన్లకు శాశ్వత పరిష్కారం
## పార్టీ నిర్ణయాలన్నీ అధిష్టానం దృష్టిలోఉంటాయి : రేవంత్

**హైదరాబాద్, ఫిబ్రవరి 7 (అక్షరం న్యూస్):**

తెలంగాణ క్యాబినెట్ విస్తరణ లేనట్లేనని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఢిల్లీలో ఉన్న రేవంత్.. మీడియాతో చిట్ చాట్ లో కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రివర్గంలో తొలగింపులు, చేర్పులపై పార్టీ అధిష్టానానిదే తుది నిర్ణయమని%ా% తాను ఎవరి పేర్లనూ ప్రతిపాదించలేదన్నారు.మరోవైపు పీసీసీ కార్యవర్గం కూర్పు ఖరారైందని, రేపటిలోగా ప్రకటన వెలువడే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో కులగణన సర్వే



## 12న ట్రంప్‌తో మోదీ

# మీటింగ్ ఫిక్స్..



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 (అక్షరం న్యూస్)**

ప్రధాన నరేంద్ర మోదీ అమెరికా పర్యటన తేదీలు ఖరారు అయ్యారు. ఫిబ్రవరి 12-13 తేదీల్లో మోదీ అమెరికాలో పర్యటిస్తారని విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ శుక్రవారంనాడు తెలిపారు. తన పర్యటనలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను మోదీ కలుసుకుంటారు."ఫిబ్రవరి 12,13 తేదీల్లో ప్రధాని మోదీ అమెరికాలో అధికారిక పర్యటిస్తారు. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణస్వీకరాం చేపట్టిన తర్వాత మోదీ జరుపుతున్న తొలి పర్యటన ఇది. ట్రంప్ ప్రమాణస్వీకారం అనంతరం మొదటగా కలుసుకోనున్న కొద్ది మంది ప్రపంచ నేతల్లో మోదీ ఒకరు" అని మిడియా సమావేశంలో మిస్రీ తెలిపారు.

# రూ. 333 కోట్లు, 100 మంది అమ్మాయిలతో..

## బత్తుల ప్రభాకర్ టార్గెట్స్ చూస్తే మైండ్ బ్లాంక్

**హైదరాబాద్, ఫిబ్రవరి 7 (అక్షరం న్యూస్):**

అతడి టార్గెట్ 100 మంది అమ్మాయిలను అనుభవించడం.. అతడి టార్గెట్ 333 కోట్ల రూపాయలు కొట్టేయడం.. అతడి టార్గెట్ ఇంజనీరింగ్ కాలేజీలలో డబ్బు కొట్టేయడం.. అతడి టార్గెట్ వైజాగ్ జైల్‌లో ఉన్న ఖైదీని కాల్చి చంపడం.. ఇన్ని టార్గెట్లు పెట్టుకున్న అతడిని సైబరాబాద్ పోలీసులు టార్గెట్ చేశారు. దెబ్బకు అతడి మీద ఉన్న 80 కేసులను పోలీసులు బయటికి తీశారు. హైదరాబాద్‌లో రెండు రోజుల క్రితం ప్రిజం పబ్ వద్ద జరిగిన కాల్పుల కేసులో నిందితుడు ప్రభాకర్ అలియాస్ రాహుల్ రెడ్డి అలియాస్ సర్వేష్ రెడ్డి అలియాస్ హర్ష రెడ్డి అలియాస్ బిట్టు..



## ఇక కేవలం రూ.99కే.. హైదరాబాద్ నుంచి విజయవాడకు బస్ జర్నీ!




**హైదరాబాద్, ఫిబ్రవరి 7 (అక్షరం న్యూస్):**

హైదరాబాద్-విజయవాడ మధ్య ప్యాసింజర్ రష్ ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఉభయ రాష్ట్రాలు బస్సుల సంఖ్య పెంచినప్పటికీ.. రద్దీ అలాగే కొనసాగుతుంది. ఇక ఈ మధ్య కాలంలో తెలంగాణ సర్కార్ రాష్ట్రవ్యాప్తంగా ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తెచ్చింది. పలు ప్రవేట్ సంస్థలు సైతం

# చేసిన పని చెప్పుకుందాం..

మొత్తం 15శాతం రిజర్వేషన్ మూడు గ్రూపులుగా విభజించింది. ఎస్సీ కులాల గ్రూప్‌లకు రోస్టర్ పాయింట్లు, క్రిమీలేయర్ విధానాన్ని కూడా అమలు చేయాలని కమిషన్ సిఫారసు చేసింది. జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ ఇచ్చిన రిపోర్ట్‌కు తెలంగాణ శాసనసభ, శాసన మండలి ఆమోదం తెలిపాయి.

ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో సీఎం ప్రకటన చేశారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని.. దేశంలోనే వర్గీకరణ అమలుచేసే మొదటి రాష్ట్రంగా తెలంగాణ ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. పలు జిల్లాల్లో పర్యటించి సమగ్ర నివేదిక రూపొందించిన ఏకసభ్య కమిషన్ వర్గీకరణ చేయాలని సిఫారసు చేసిందని అన్నారు. అమలుపై ప్రతిపాదనలు చేస్తున్నానని వర్గీకరణకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని రేవంత్ రెడ్డి అన్నారు.

ఈ నేపథ్యంలోనే ఇటీవల హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సీఎల్పీ సమావేశం జరిగింది. ఈ భేటీకి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ హాజరయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికలు, ఎస్సీ వర్గీకరణ, కులగణన సర్వేపై మీటింగ్‌లో ఆరు గంటలపాటు సుదీర్ఘ చర్చ జరిగింది.

కులగణన ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. కులగణన చట్టబద్ధం అయినా కాకపోయినా.. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం సీట్లు బీసీలకు కేటాయించే బాధ్యతను ఎమ్మెల్యేలు తీసుకోవాలన్నారు. పార్టీలో చేరిన వారితో కలిసి పని చేయాలన్నారు. రేషన్‌కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల విషయంలో ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృతి చేయాలన్నారు. ఈ పథకాలకు లబ్దిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ అన్న విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు సీఎం రేవంత్. అలాగే, స్థానిక సంస్థల ఎన్నికల్లో వీలైనన్ని గ్రామాలు ఏకగ్రీవం అయ్యేలా చూసుకోవాలని ప్రజాప్రతినిధులకు మార్గనిర్దేశం చేశారు ముఖ్యమంత్రి. ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచేలా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు.

ఈ నేపథ్యంలోనే ప్రజలకు చేస్తున్న మంచి పనులను క్షేత్రస్థాయిలో తీసుకువెళ్ళేలా కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. ఫిబ్రవరి నెలలో రెండు భారీ బహిరంగ సభలు నిర్వహించేలా ప్లాన్ చేస్తోంది. రాష్ట్రంలో నిర్వహించే సభలకు అధినాయకత్వాన్ని కూడా ఆహ్వానిస్తున్నట్లు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై మెదక్ జిల్లాలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని.. ఈ బహిరంగ సభకు ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గేను ముఖ్య అతిథిగా ఆహ్వానిస్తామన్నారు. అలాగే, సూర్యాపేటలో బీసీ బహిరంగ సభకు రాహుల్ గాంధీని తీసుకువస్తామని టీపీసీసీ చీఫ్ తెలిపారు. న్యూఢిల్లీలోని పార్టీ నాయకత్వాన్ని సంప్రదించిన తర్వాత వేదికలు, తేదీలను నిర్ణయిస్తామన్నారు. అయితే రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో జరిగిన మార్పును అణగారిన వర్గాలకు వివరించడానికి ఇది ఒక అవకాశమని కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం భావిస్తోంది.

ఇదిలావుంటే, తెలంగాణ 1997 నుండి %బాజ% వర్గీకరణ కోసం డిమాండ్ ఉంది. 1997లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (%వీ్రాూ%) వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ , షెడ్యూల్డ్ కులాలలోని మాదిగ, దాని ఉప కులాలకు మరిన్ని ప్రయోజనాలను కోరుతూ ఉద్యమానికి నాయకత్వం వహించారు. అప్పటి నుండి తెలుగు రాష్ట్రాల్లో %బాజ% వర్గీకరణ డిమాండ్ పెరుగుతూ వచ్చింది.

## 19 మంది హైకోర్టు జడ్జిల ఫోన్ల ట్యాపింగ్

ఒక సుప్రీంకోర్టు జడ్జి ఫోన్లను నిందితులు ట్యాప్ చేశారని వెల్లడించారు. ఇది అత్యంత తీవ్రమైన నేరమని, ఇదే విషయాన్ని హైకోర్టుకు సీల్డ్ కవర్‌లో సమర్పించామని చెప్పారు.
కేసులో ఉన్న తీవ్రత దృష్ట్యా ఏ-6కు బెయిల్ ఇవ్వరాదని కోరారు. కాగా, నిందితుడు శ్రవణ్‌రావు తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. తన క్లయింటు విదేశాల్లో ఉన్నప్పటికీ.. తన చిరునామా, ఫోన్ నంబర్లు మొత్తం పబ్లిక్ డొమైన్‌లో ఉంచారని తెలిపారు. వాటితోపాటు ఇతర అన్ని వివరాలతో హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌కు పిటిషనర్ ఈ-మెయిల్ పంపారని పేర్కొన్నారు. దర్యాప్తునకు పూర్తిస్థాయిలో సహకరించడానికి పిటిషనర్ సిద్ధమని చెప్పారు. కాగా, తాను ఒక జర్నలిస్టునని, ఎవరినైనా కలిసే హక్కు తనకు ఉంటుందని, పోలీసులు పెట్టిన సెక్షన్‌లు ప్రభుత్వ ఉద్యోగులకే తప్ప.. తనకు వర్తించవని పిటిషన్‌లో శ్రవణ్‌కుమార్‌రావు అన్నారు. వాదనలు విన్న ధర్మాసనం.. తీర్పు రిజర్వు చేస్తున్నట్లు ప్రకటించింది.

రెండో కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వండి..

కాంగ్రెస్ నాయకుడు, వ్యాపారి చక్రధర్‌గౌడ్, ఆయన కుటుంబ సభ్యుల ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం (రెండో ఎఫ్ఐఆర్)లో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని ఈ కేసులో ఏ-2గా ఉన్న రిటైర్డ్ డీసీపీ రాధాకిషన్‌రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ సింగిల్ జడ్జి ఎదుట ఈ నెల 10న విచారణకు రానుంది. కాగా, ఈ కేసును కొట్టేయాలని రాధాకిషన్‌రావు ఇప్పటికే క్వాష్ పిటిషన్ దాఖలు చేయగా.. ఈ నెల 12 వరకు ఆయనను అరెస్ట్ చేయరాదంటూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు ఇదే కేసులో ఏ-1గా ఉన్న హరీశ్‌రావు సైతం క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ ఈనెల 12కు వాయిదా పడింది.

## ఫలితాలపై ఉత్కంఠ..

తమను తక్కువగా అంచనా వేసిన ప్రతిసారి అందుకు భిన్నంగా ఫలితాలు వచ్చాయని, ఈసారి కూడా ఆప్‌దే గెలుపని, నాలుగోసారి కేజ్రీవాల్ సీఎం పగ్గాలు చేపడతారని ఆమ్ ఆద్మీ పార్టీ ధీమా వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో గతంలో ఎగ్జిట్ పోల్స్ ఏం చెప్పాయి? జరిగిందేమిటి? ఒకసారి విశ్లేషిద్దాం.
2013 ఎగ్జిట్ పోల్స్

2013 అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ అనంతరం ఎగ్జిట్ పోల్స్ బీజేపీకి అనుకూలంగా అంచనాలు వేశాయి. 35 సీట్లు బీజేపీ గెలుచుకుంటుందని, ఆప్, కాంగ్రెస్ చెరో 17 సీట్లు గెలుచుకుంటాయని అంచనా వేశాయి. అయితే అంచనాలకు భిన్నంగా ఆప్ 28 సీట్లు గెలుచుకుంది. బీజేపీ 32 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ కేవలం 8 సీట్లు సాధించింది. దీంతో కాంగ్రెస్ సపోర్ట్‌తో ఆప్ స్వల్పకాలం ఢిల్లీలో పాలన సాగించింది.

2015లో..
2015లో 6 ఎగ్జిట్ పోల్స్ ఆప్ విజయం సాధిస్తుందని అంచనా వేసినప్పటికీ సాధించబోయే సీట్లను సరిగా అంచనా వేయలేకపోయాయి. ఆప్ యావరేజ్‌గా 45 సీట్లు గెలవచ్చని సర్వే సంస్థలు అంచనా వేశారు. అయితే ఆప్ 67 సీట్లతో రికార్డు స్థాయి విజయం సొంతం చేసుకుంది. బీజేపీ కేవలం 3 సీట్లకే పరిమితం కాగా, కాంగ్రెస్ ఖాతా కూడా తెరవకుండా చతికిల పడింది.

2020లో..
2020లో ఆప్ ఆధిపత్యం ఉంటుందని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. అయితే ఎన్ని సీట్లు గెలచవచ్చనే అంచనాల్లో విఫలమయ్యాయి. యావరేజ్‌గా 52 సీట్లు ఆప్ గెలుచుకుంటుందని, బీజేపీకి 17 వస్తాయని అంచనా వేశాయి. అయితే ఇందుకు భిన్నంగా ఆప్ 62 సీట్లు గెలుచుకుంది. బీజేపీ 8 సీట్లు గెలుచుకుంది. కాంగ్రెస్ మరోసారి ఒక్క సీటు కూడా గెలవకుండా చతికిలపడింది.
ఆసారి 55 ఖాయం... కేజ్రీవాల్

కాగా, 2025 ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను 'ఆప్' చీఫ్ కేజ్రీవాల్ తోసిపుచ్చారు. 55 సీట్లు ఆప్‌కు వస్తాయని, మహిళా ఓటర్లు పూర్తి స్థాయిలో ఓటింగ్ జరిపితే 55 నుంచి 60 సీట్లు వచ్చినా ఆశ్చర్యపోనవరసం లేదని అన్నారు. ఏదిఏమైనా ఎగ్జిట్ పోల్స్ అంచనాలు నిజమవుతాయా? కేజ్రీవాల్ జోస్యం ఫలిస్తుందా అనేది మరికొద్ది గంటల్లోనే తేలనుంది.

## రూ. 333 కోట్లు, 100 మంది అమ్మాయిలతో..

ఇలా ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 10 పేర్లు మార్చుకుంటూ రెండు తుపాకులు క్యారీ చేస్తూ.. నెలకు ఒక చోరీ చేస్తూ హైదరాబాద్‌లో తెగ ఎంజాయ్ చేస్తున్న మోస్ట్ వాంటెడ్ ప్రభాకర్ కథ వింటుంటే సినిమా విల్లన్లు కూడా పనికి రారు అనే రీతిలో ఉంది.

ప్రభాకర్.. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 10 పేర్లు మార్చుకుంటూ కోట్ల కొద్ది రూపాయలు కాజేస్తూ హైదరాబాద్ రోడ్లపై షికారు కొడుతూ బిందాస్‌గా బ్రతికేస్తున్నాడు. హైదరాబాద్‌లో నెలకు లక్ష రూపాయల ఇంటి అద్దె చెల్లిస్తూ లగ్జరీ 3%దీఎఖ% ఇంట్లో ఉంటూ.. ఇంటి మొత్తాన్ని జిమ్ముగా మార్చేసి నిరంతరం ఫిట్‌గా ఉండేందుకు ప్రయత్నిస్తుంటాడు. నెలకు కావాల్సిన ఖర్చు మొత్తాన్ని ఒక్కరోజులో సంపాదించేస్తాడు. ఇ%శీ%దుకు అతడు చేసే పని ఒక కాలేజీని సందర్శించడం మాత్రమే.. తన బంధువులు కాలేజీలో ఉన్నారని వారికి ఫీజు కట్టాలని కాలేజీ సిబ్బందిని ఫీజు కట్టించుకునే విభాగం ఎక్కడ ఉందో తెలుసుకొని ఆ రూమ్ దగ్గరికి.. ఆ రూమ్‌కి సంబంధించిన బ్లూ ప్రింట్ మొత్తం.. ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్‌లతో పాటు క్యాష్ ఉంచే ప్లేస్ వరకు అన్నింటినీ క్షుణ్ణంగా అదే రోజు రాత్రి కేవలం గేటు దగ్గర మాత్రమే సెక్యూరిటీ ఉందని గమనించి ఎలాగోలా లోపలికి వెళ్లి తనతో తీసుకెళ్లిన కట్టర్లు, ఇనుప రాడ్లతో కిటికీలు తొలగించి డబ్బు కాజేస్తాడు. ఆంధ్రప్రదేశ్ చిత్తూరు జిల్లాకు చెందిన ప్రభాకర్ 2013 నుంచి చోరీలు చేయటం ప్రారంభించాడు. ఇప్పటివరకు ఏడుసార్లు వివిధ జైళ్లకు వెళ్ళొచ్చాడు.

జైలులో ఉన్న సమయంలో తనను వేధించిన తోటి ఖైదీని చంపాలని జైలు నుంచి బయటకు వచ్చాక నిర్ణయించుకున్నాడు. దాని కోసం బీహార్ నుంచి మూడు గన్స్ తెప్పించాడు. వీటితో పాటు 500 బుల్లెట్లను తెప్పించుకున్నాడు. ఈ గన్స్‌ను బెదిరింపులకు పాల్పడేందుకు కూడా ఉపయోగిస్తుంటారు. అయితే ప్రిజమ్ పబ్ వద్ద కూడా ఇతడు తుపాకీతో కాల్పులకు తెగబడ్డాడు. ప్రభాకర్ శరీరం మీద మూడు టాటూలు పోలీసులు గుర్తించారు. అందులో 3, ం, 100 అని పచ్చబొట్టు పొడిపించుకున్నాడు. ఈ మూడింటికి మూడు అర్థాలు ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు. 3 అంటే 333 కోట్ల రూపాయలను చోరీ చేయటం ఇతడి టార్గెట్.. వందమంది అమ్మాయిలను ట్రాప్ చేసి వారిని అనుభవించాలని ఇతగాడు ఆశ. తన టార్గెట్లను ఎక్కడ మరిచిపోతాడోనని ఇలా శరీరం మీద పచ్చబొట్టు పొడిపించుకుని అందరిని షాక్‌కు గురి చేశాడు.

ఇతడు చోరీ చేసే విధానం, చోరీ చేశాక తప్పించుకునే వ్యూహాలు పోలీసులకు సైతం అంతు చిక్కలేదు. అందుకు కారణం ఇతడు వేసే వ్యూహాలే.. సాధారణంగా ఏదైనా చోరీలు చేసేవారు కచ్చితంగా ఒక ముఠాగా ఏర్పడి ప్లాన్ చేసి దానిని ఎగ్జిక్యూట్ చేస్తూ ఉంటారు. కానీ ఇక్కడ సింగిల్ హ్యాండ్ గణేష్ రీతిలో అంతా తానై చూసుకున్నాడు ప్రభాకర్. ప్లాన్ అతనే వేస్తాడు. రెక్కీ అతనే నిర్వహిస్తాడు. చోరీ అతనే చేస్తాడు. చివరికి లాభం కూడా ఒక్కడే అనుభవిస్తాడు. కొట్టేసిన డబ్బు మొత్తాన్ని జల్సాలకు వినియోగిస్తాడు. ప్రభాకర్‌కు ఒక బ్యాంక్ అకౌంట్ కూడా లేదు. తాను కొట్టేసిన 2.5 కోట్ల రూపాయలలో పోలీసులకు కేవలం 62,000 రూపాయలు మాత్రమే దొరికిందంటే ప్రభాకర్ ఎంత జగత్ కిలాడినో అర్థం చేసుకోవచ్చు. ఇక ప్రభాకర్ నివసించే విధానం గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. కొట్టేసిన డబ్బును ఆచితూచి ఖర్చుపెడతాడు అనుకుంటే పొరపాటే.. ఇష్టం వచ్చినట్లు తనకు నచ్చిన అపార్ట్మెంట్‌ను సెలెక్ట్ చేసుకుంటాడు. గచ్చిబౌలి, మాదాపూర్ లాంటి ప్రాంతాల్లో విలాసవంతమైన విల్లాల్లో నెలకు లక్ష రూపాయల అద్దె చెల్లిస్తూ ఉంటాడు. ఎక్కడైనా పోలీసులకు తన మీద అనుమానం వచ్చింది అని భావిస్తే చాలు వెంటనే మకాం మార్చేస్తాడు.

ఇక తాజాగా ప్రభాకర్ అరెస్ట్ అయ్యే సమయానికి ఒక సాఫ్ట్వేర్ ఇంజనీర్ సైతం తన రూమ్‌లో ఉంటున్నట్టు పోలీసులు గుర్తించారు. గచ్చిబౌలి ప్రాంతంలోనే జాస్మిన్ అనే గేటెడ్ కమ్యూనిటీలో ఉండేవాడు. అతడి ఇల్లు మొత్తం కూడా అత్యధిక జిమ్ పరికరాలు ఉండేవి. ఎంత తెలివిగా చోరీలు చేసి పోలీసుల నుంచి తప్పించుకున్న జిమ్ చేయటం మాత్రం అతడు మానలేదు. ఇక ప్రభాకర్ ఇంట్లో లభించిన బుల్లెట్లు చూసి పోలీసులకు మైండ్ బ్లాక్ అయింది. ఒక వ్యక్తి 500 బుల్లెట్లను దాచుకోవడం ఆషామాషీ విషయం కాదు. మూడు తుపాకుల్లో మహా అయితే 18 బుల్లెట్స్ పడతాయి. కానీ ప్రభాకర్ ఇంట్లో లభించిన సూట్ కేసులో ఈ గన్స్‌ను, బుల్లెట్స్‌ను స్టోర్ చేసుకున్నాడు. 19 ఏళ్లకే క్రిమినల్ ట్రాక్ రికార్డు తెరిచిన ప్రభాకర్‌కు గన్స్‌ను ఎలా కాల్చాలో ప్రత్యేక ప్రాక్టీస్ తీసుకున్నాడు. అయితే అతడికి ఎవ్వరూ గన్స్ ఇలా కాల్చాలి అని నేర్పించలేదు. తనకు తానుగా నగరం శివారులో ఉన్న రైల్వే స్టేషన్ పరిసరాలతో పాటు , ఔటర్ రింగ్ రోడ్ వద్ధ ఉన్న చెట్ల పొదల్లో ఈ షూటింగ్‌ను ప్రాక్టీస్ చేశాడు.

ఇంత విలాసవంతంగా జీవిస్తున్న ప్రభాకర్ దినచర్య ఒక వీఐపీలా ఉండేది. పొద్దున లేవగానే గంటల తరబడి జిమ్ చేస్తుంటాడు. తనకు నచ్చిన ఆహారం తింటాడు. ఇక సాయంత్రం అవగానే తనకు నచ్చిన పబ్బుకు వెళ్లి షికారు చేస్తుంటాడు. ఇక అమ్మాయిల సంగతి చెప్పనక్కర్లేదు. 2020లో తూర్పుగోదావరి జిల్లాకు చెందిన ఒక అమ్మాయిని వివాహం చేసుకొని వదిలేసాడు. ఇక తాజాగా ఒడిస్సాకు చెందిన మరో అమ్మాయితో సహజీవనం చేస్తున్నాడు. ప్రిజం పబ్బు ఘటనకు ముందు సదరు అమ్మాయిని ఒడిస్సాకు పంపించాడు. ప్రభాకర్ కోసం నాలుగు రాష్ట్రాల పోలీసులు కాచుకుని కూర్చున్నారు. అతడు ఎప్పుడు దొరుకుతాడా ఎప్పుడు అరెస్టు చేసి తీసుకెళ్దామా అనే ధోరణితో పోలీసులు అనేక రాష్ట్రాల్లో గాలించారు. చివరికి తెలంగాణ సైబరాబాద్ పోలీసులకు ప్రిజమ్ పబ్ వద్ద దొరికాడు.

ఇంతటి నేర చరిత్ర కలిగిన ప్రభాకర్ కుటుంబ నేపథ్యం షాక్ కు గురి చేస్తుంది .ప్రభాకర్ కాల్పులు జరిపిన సమయంలో గాయపడ్డ కానిస్టేబుల్ వెంకట్రామరెడ్డి హాస్పిటల్లో కోరుకుంటున్నాడు. ఇక ఈ ఘటన తరువాత ప్రభాకర్ కోసం ఇతర రాష్ట్రాల పోలీసులు గచ్చిబౌలి పోలీసులను సంప్రదిస్తున్నారు. త్వరలోనే అతనిపై పీడీ యాక్ట్ సైతం నమోదు చేయబోతున్నారు సైబరాబాద్ పోలీసులు.






## మంత్రివర్గ విస్తరణ లేనట్లే

ఆషామాషీగా జరగలేదని, అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని చాలా జాగ్రత్తగా చేశామని సీఎం రేవంత్ అన్నారు. రాష్ట్రంలో బీసీలు ఐదున్నర శాతం పెరిగారని పేర్కొన్నారు. తాము చేపట్టి సర్వేతో ముస్లిం రిజర్వేషన్లకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని భావిస్తున్నట్లు సీఎం రేవంత్ తెలిపారు.

మరోవైపు తాను రాహుల్‌గాంధీ అపాయింట్‌మెంట్ కోరలేదని, తనకు రాహుల్‌కు మధ్య ఎలాంటి గ్యాప్ లేదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం, పార్టీ తీసుకునే కీలక నిర్ణయాలన్నీ దాదాపు అధిష్టానం దృష్టిలోనే ఉంటాయని తెలిపారు. పార్టీ, నేతల మనోభావాలకు అనుగుణంగానే ఉంటాను తప్ప.. వ్యక్తిగత నిర్ణయాలు ఎప్పుడూ ఉండవని చెప్పారు.

ప్రతిపక్ష నేతల కేసుల విషయంలో చట్ట ప్రకారమే ముందుకు వెళ్తామన్నారు. త్వరగా అరెస్ట్ చేయించి జైలుకి పంపాలనే ఆలోచన లేదన్నారు. సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా పని చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. పార్టీ ఇచ్చిన పని పూర్తి చేయడమే తన లక్ష్యమని సీఎం రేవంత్ చెప్పారు. పని చేసుకుంటూ పోవడమే తనకు తెలుసని.. ప్రతి ఒక్క విమర్శకు తాను స్పందించాల్సిన అవసరం లేదని హాట్ సీఎం రేవంత్ రెడ్డి కామెంట్స్ చేశారు.

## 12న ట్రంప్‌తో మోదీ మీటింగ్ ఫిక్స్..

అమెరికా అధ్యక్షుడిని వచ్చేవారంలో కలుసుకునేందుకు మోదీని ఆహ్వానించినట్టు వైట్‌హౌస్ ప్రతినిధి ఒకరు ఇటీవల ప్రకటించిన క్రమంలో మోదీ పర్యటన తేదీలు ఖరారయ్యారు.
భారత ప్రధానమంత్రికి తాను ఆతిథ్యం ఇవ్వనున్నట్టు ట్రంప్ గత నెలలో ప్రకటించారు. "చాలాకాలం తర్వాత ఈరోజు ఉదయం ఫోనులో మాట్లాడాను. బహుశా ఫిబ్రవరిలో ఆయనకు శ్వేతసౌధానికి వచ్చే అవకాశం ఉంది" అని ట్రంప్ తెలిపారు. గత జనవరి 27న ట్రంప్‌తో మోదీ ఫోనులో సంభాషించారు. అంతర్జాతీయ శాంతి, భద్ర, టెక్నాలజీ-ట్రేడ్-డిఫెన్స్ రంగాల్లో అడ్వాన్స్‌డ్ కోఆపరేషన్‌కు తీసుకోవాల్సిన చర్యలపై ఉభయులూ చర్చించారు. అమెరికాతో వాణిజ్య సంబంధాలు పెంచుకోవడంతో పాటు దేశంలోని స్కిల్డ్ వర్కర్లకు వీసాల మంజూరును సులభతరం చేయాలని ప్రధానంగా ఈ పర్యటనలో ట్రంప్ దృష్టికి మోదీ తీసుకువచ్చే అవకాశాలున్నాయి.

## ఇక కేవలం రూ.99కే.. హైదరాబాద్ నుంచి విజయవాడకు బస్ జర్నీ!

ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తెస్తున్నాయి. తాజాగా ఫ్లిక్స్ ఈవీ బస్సుల్ని తెలంగాణ ట్రాన్స్‌పోర్ట్ మినిస్టర్ పొన్నం ప్రభాకర్ జెండా ఊపి స్టార్ట్ చేశారు. హైదరాబాద్-విజయవాడ మధ్య ఈ బస్సుల సర్వీసులు అందుబాటులో ఉండనున్నాయి. ఈటీవో మోటార్స్‌తో కలిసి ఫ్లిక్స్ బస్ ఇండియా ఈ బస్సులు అందుబాటులోకి తెచ్చింది. కాగా తెలంగాణ సర్కార్ ఈవీలను ఎంకరేజ్ చేస్తుందని మంత్రి ప్రభాకర్ చెప్పారు. ప్రతి వాహనం ఈవీ ఉండాలనేది సీఎం రేవంత్ ఆలోచన అన్నారు. ఈవీలతో వాయు కాలుష్యాన్ని నియంత్రించడం సాధ్యమవుతుందన్నారు.
తెలంగాణలో ఎలక్ట్రిక్ వాహనాల వాడకం పెంచడం కోసం కొత్త విధానాలు అమలు చేస్తున్నట్లు వెల్లడించారు మంత్రి పొన్నం. నగరంలోని ఆర్టీసీ బస్సులను ఎలక్ట్రిక్ బస్సులుగా మార్చే ప్రయత్నంలో ఉన్నామని.. ఇతర వాహనాలను కూడా ఎలక్ట్రిక్‌లోకి మార్చేందుకు ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. హైదరాబాద్-విజయవాడ మధ్య ఈవీ బస్సులు మూడు, నాలుగు వారాల తర్వాత అందుబాటులో ఉంటాయని ఫ్లిక్స్ బస్ సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. ఆ తర్వాత విజయవాడ-వైజాగ్ మధ్య కూడా సర్వీసులు అందుబాటులోకి తెస్తామన్నారు. అంతేకాదు సర్వీసులు స్టార్ట్ అయ్యాక.. నాలుగు వారాల పాటు రూ.99తో హైదరాబాద్ నుంచి విజయవాడకు ప్రయాణించే సౌలభ్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. ఐదు గంటల్లో బస్సులు గమ్యానికి చేరుకుంటాయని.. అన్ని ప్రభుత్వ పథకాలు తమ బస్సుల్లోనూ వర్తిస్తాయని వివరించారు. ఈ బస్సుల్లో 49 మంది ప్రయాణం చేయొచ్చని.. మున్ముందు స్లీపర్ కోచ్‌లతో కూడా బస్సులను అందుబాటులోకి తీసుకొస్తామని వివరించారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా భారీ మెజారిటీ తో గెలిచి... సీఎం రేవంత్ రెడ్డి, సోనియాగాంధీకి గిఫ్ట్ ఇస్తా.

**హైదరాబాద్, ఫిబ్రవరి 7 (అక్షరం న్యూస్):**

కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డి అన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆయన శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ లో నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తనపై నమ్మకంతో టికెట్ కేటాయించిన కాంగ్రెస్ అధిష్టానానికి ధన్యవాదములు తెలియజేశారు. కాంగ్రెస్ నమ్మకాన్ని నిలబెడతానని చెప్పారు. ఫిబ్రవరి 10వ తేదీన రెండో సెట్ నామినేషన్ దాఖలు చేయనున్నానని తెలిపారు. భారీ ఎత్తున ర్యాలీ చేపట్టబోతున్నామని చెప్పారు. అనతి కాలంలోనే కాంగ్రెస్ నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించిందని కొనియాడారు. పార్టీ పథకాలతోపాటుగా నరేంద్రుడి నవరత్నాలు పేరిట మేనిఫెస్టోతో పట్టభద్రుల వద్దకు చేరుకోబోతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డితోపాటు ఆయన కుటుంబీకులు, సన్నిహితులు పాల్గొన్నారు..

## మల్లికార్జున ఖర్గేతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7 (అక్షరం న్యూస్)**

సీఎం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో భాగంగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ పీసీసీ కార్యవర్గంతో పాటు పలు అంశాలపై ఖర్గేతో చర్చించారు.

ఎస్సీ వర్గీకరణ, కుల గణన అంశాలపై వారి మధ్య చర్చ జరిగింది. తెలంగాణలో ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని నిర్ణయించినట్లు ఖర్గేకు వెల్లడించారు. సూర్యాపేటలో ఈ నెలలో నిర్వహించనున్న బీసీ కుల గణన బహిరంగ సభకు రాహుల్ గాంధీని ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. అలాగే ఎస్సీ వర్గీకరణకు సంబంధించి ఏప్రిల్‌లో గజ్వేల్‌లో సభ నిర్వహిస్తున్నామని, ఈ సభకు రావాలని ఖర్గేను సీఎం రేవంత్ కోరారు.



# ఊటుకూరు గాదేపాడు బస్సు సర్వీసులను కొనసాగించాలి...

## కామేపల్లి మండలంలో ఉన్న గ్రామాలకు కొత్తగా పల్లె వెలుగు బస్సు సర్వీసులను కొనసాగించాలి... ఎన్ వి రాకేష్ మాస్ లైన్ నేత డిమాండ్...

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ /ఫిబ్రవరి 7 (అక్షరంన్యూస్)

ఖమ్మం నుండి వయా కామేపల్లి, ఊట్కూరు మీదుగా గాదేపాడు వెళ్ళే ఆర్టీసీ బస్సును నిలిపివేశారు. నిలిపివేసిన బస్సు సర్వీసును ప్రయాణికులకు అనుకూలంగా వెంటనే కొనసాగించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ వి రాకేష్ డిమాండ్ చేశారు.ఖమ్మం నుండి ముచ్చర్ల జాస్తిపల్లి కామేపల్లి ఊటుకూరు మీదుగా గాదేపాడు ఇల్లందుకు వెళ్లే బస్సు సర్వీసు యధావిధిగా కొనసాగించాలని శుక్రవారం ఖమ్మం బస్సు డిపో మేనేజర్ తో మాట్లాడి బస్ సర్వీసులను కొనసాగించాలని రాకేష్ కోరారు.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శివర్గ సభ్యులు ఎన్వి రాకేష్ మాట్లాడుతూ గత 20 రోజులుగా ఖమ్మం నుంచి కామేపల్లి ఊటుకూరు మీదుగా గాదెపాడు వెళ్లే ఆర్టీసీ బస్ సర్వీసు గ్రామాలకు రాకపోవడంతో దీనివలన స్కూల్ , కాలేజీ విద్యార్థులు, ఉద్యోగస్తులు, ఖమ్మం వివిధ పనులకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కామేపల్లి మండలానికి రావాలంటే ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇల్లందు నియోజకవర్గంలో ఉన్న కామేపల్లి మండలానికి ఇల్లందులో కొత్త డిపో ఏర్పడ్డా గాని కామేపల్లి మండలం లో ఉన్న గ్రామాలకు ఒక్క పల్లె వెలుగు బస్సు కూడా రాకపోవడం దుర్మార్గమని వారన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పల్లెకు బస్సు సౌకర్యం కల్పించి మహిళలకు ఉచితంగా బస్సు సర్వీసులను ఏర్పాటు చేస్తామని చెప్పారు. గానీ దాని అమలు చేయలేదని వారన్నారు. ఇల్లందు,ఖమ్మం ఆర్టీసీ అధికారులు సకాలంలో స్పందించి ఊటుకూరు గాదేపాడు సర్వీస్ కొనసాగించాలని, ఖమ్మం నుండి పండితాపురం సంత దగ్గర నుండి ఒడ్డుగూడెం, సాతానిగూడెం, ముచ్చర్ల, జాస్తిపల్లి కామేపల్లి, ఊట్కూర్, ఎర్రబోడు, మాణిక్యారం, గాదెపాడు, ఇల్లందుకు మరియు మద్దులపల్లి రేపల్లెవాడ బాసిత్ నగర్ ముచ్చర్ల వరకు ప్రయాణికులకు అనుకూలంగా కొత్త బస్ సర్వీస్ లను కొనసాగించాలని వారి డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమానికైనా వెనకడబోమని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



# నూతన వధూవరులకు మంత్రి పొంగులేటి దంపతుల ఆశీర్వాదం..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ 7 (అక్షరంన్యూస్)

గుంటూరు : గుంటూరులోని శ్రీ కన్వెన్షన్స్ లో శుక్రవారం జరిగిన యర్రం శ్రీనివాస రెడ్డి కుమారుడు జగదీశ్వర్ రెడ్డి – శ్రీ నిఖిల వివాహ వేడుకకు తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఆయన సతీమణి పొంగులేటి మాధురి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు నూతన వధూవరులను నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు.

# అమెరికా ప్రభుత్వ దుర్మార్గ చర్యను ఖండించండి...

## భారతీయ యువకులకు సంకెళ్లు వేసి నిర్బంధిస్తే మౌనంగా ఉన్న ప్రధాని మోడీ.. నున్నా నాగేశ్వరరావు, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి.



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ 7 (అక్షరంన్యూస్)

అమెరికాలో కొంతమంది చట్టవిరుద్ధంగా ప్రవేశించారని వారిని నిర్బంధించి సంకెళ్లు వేసి భారతదేశానికి పంపించటం తప్పుడు చర్యని, సంకెళ్లు వేయటం అనేది సామ్రాజ్యవాద దుర్మార్గపు ట్రంప్ నీతి అని, దీనిని సభ్య సమాజం ఖండించాలని 140 కోట్ల మంది ఉన్న భారతదేశాన్ని ప్రధానమంత్రి మోడీని అవమానపరచడమే అని అన్నారు. కొద్దిమంది ఉద్యోగ అవకాశాలు కోసం అనేక కన్సల్టేషన్ సెంటర్స్ ద్వారా అమెరికా వెళ్లడం జరిగిందని అమాయకమైనటువంటి యువకులు చెప్పిన విషయాలను ఆధారంగా వారు అమెరికా వెళ్ళటం ఉద్యోగ అవకాశాలు రాక అనేక ఇబ్బందులకు గురికావటం జరుగుతుందని ఈ క్రమంలోనే ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత అనుమతి లేని వలసదారులందరిని వారి దేశాలకు పంపించే క్రమంలో అమానుషంగా వ్యవహరించిందని భారతీయుల చేతులకు సంకెళ్లు వేసి వారిని కదలనీయకుండా కట్టడి చేసి అమెరికా సైనిక విమానంలో సుదీర్ఘంగా ప్రయాణం చేయించారని పౌరుల పట్ల ఇంత అమానుషంగా ప్రవర్తిస్తుంటే మోడీ ప్రభుత్వం పిరికి పందలాగా వ్యవహరించిందని ప్రధాని మోడీ అమెరికాకు, అధ్యక్షుడు ట్రంప్ కు భయపడుతున్నాడని దేశ సార్వభౌమాధికారాన్ని దెబ్బతీసే ఈ అమెరికా చర్యలను ప్రతి ఒక్క భారతీయుడు ఖండించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. భారతీయ యువకులకు సంకెళ్ళు వేసి నిర్బంధించడాన్ని ఖండిస్తూ సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ



ఆధ్వర్యంలో ఎన్ఎస్పి సెంటర్లో అమెరికా అధ్యక్షుడు ట్రంపు, ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగాజరిగిన సభకు సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రం అధ్యక్షత వహించారు. ఈ సభలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ

అక్రమ వలసదారులు ఉంటే వారిని గుర్తించి ఆయా దేశాల ప్రభుత్వాలకు తెలియజేసి వారిని వెనక్కి పంపించే హక్కు ప్రతి దేశానికి ఉంటుంది కానీ అమెరికాలో చేసిన చర్య మాఫియా గ్యాంగుల్ని టెర్రరిస్టులు సంఘవిద్రోహశక్తుల్ని చేసినట్లుగా ఈ యువకుల్ని చేయటం అమెరికా ప్రభుత్వ దుర్మార్గపు చర్య అని అన్నారు. వివిధ దేశాలలో అమెరికా నుండి వచ్చిన వారిని ఆ దేశ విదేశాంగ మంత్రులు ఆ దేశ ప్రభుత్వ అధికారులు విమానాశ్రయాలలో స్వాగతం పలికి తీసుకొని వెళ్లారు. కానీ భారతదేశంలో పంజాబ్ లో అమెరికా యుద్ధ విమానం దిగిన తర్వాత ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అమెరికా నుండి తిరిగి వచ్చిన భారతీయులకు దేశంలోని బిజెపి మోడీ ప్రభుత్వం సహకరించలేదు అని అన్నారు. భారతదేశంలోని కొంతమంది యువకులు కన్సల్టేషన్ సెంటర్స్ ద్వారా మోసపోతున్నారని వారి పట్ల రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలను కోరారు. యువకులకు సంకెళ్లు వేసి నిర్బంధించటం అమెరికా ప్రభుత్వ దుర్మార్గ చర్యని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, కళ్యాణం వేంకటేశ్వరరావు, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, మాదినేని రమేష్, బండి పద్మ, సీనియర్ నాయకులు ఎం. సుబ్బారావు, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, నందిపాటి మనోహర్, ఎం ఏ జబ్బార్ ఎస్.కె వి ఎ మీరా దొంగల తిరుపతిరావు మెరుగు రమణ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్ అర్బన్ కార్యదర్శి బత్తిని ఉపేందర్, ఆర్. ప్రకాష్, డివిజన్ కమిటీ సభ్యులు నర్రా రమేష్, సిహెచ్. భద్రం, అమరావతి, చిరంజీవి, 35వ డివిజన్ కార్పొరేటర్ యల్లంపల్లి వెంకటరావు, ఎన్ఆర్ఐ పేరెంట్స్ అసోసియేషన్ బాధ్యులు యెనిగండ్ల శ్రీనివాసరావు, శ్రీమన్నారాయణ, జె.నాగేశ్వరరావు, వాసిరెడ్డి వీరభద్రం, బీబీ, కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ఎంపీ కార్యాలయానికి విచ్చేసిన లలితా జ్యువెలరీ అధినేత...

## నూతన షోరూం ప్రారంభోత్సవానికి ఆహ్వానం స్వాగతం పలికిన కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్ ..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ 7 (అక్షరంన్యూస్)

ఖమ్మం: ప్రఖ్యాత లలితా జ్యువెలరీ అధినేత డాక్టర్ ఎం. కిరణ్ కుమార్ శుక్రవారం నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి క్యాంపు కార్యాలయానికి విచ్చేశారు. ఎంపీ పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఢిల్లీలో ఉండగా.. కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్.. కిరణ్ కుమార్ కు స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేశారు. వైరా రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన షోరూం ప్రారంభోత్సవం.. ఈనెల 8వ తేదీన ఉండగా.. ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఎంపీ దృష్టికి తీసుకెళ్తామన్నారు.

# పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్...



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్/ ఫిబ్రవరి 7 (అక్షరంన్యూస్)

సింగరేణి మండలం మాణిక్యారం గ్రామానికి చెందిన చల్లా వీరయ్య – కవిత దంపతుల కూతుర్లు చి. ఇందుశ్రీ, చి. సంజనశ్రీ ల కు కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో పుష్పాలంకరణ వేడుక జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని అక్షింతలు వేసి ఆశీర్వదించారు. తదనంతరం కొంతమంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా ప్రతి పేదవాడికి 6 గ్యారంటీల పథకం తప్పక అమలు జరుగుతుందని, ఈ దిశగా కాంగ్రెస్ పార్టీ చొరవ తీసుకొని గ్యాస్ సబ్సిడీ, ఫ్రీ కరెంటు, మహిళలకు ఉచిత బస్సు సదుపాయం, రేషన్ కార్డులు పంపిణీ, రైతుబంధు, ముఖ్యంగా ప్రతి పేదవాడికి ఇల్లు కట్టించాలని ధృడ లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని, నాడు 40 సంవత్సరాల క్రితం, 15 సంవత్సరాల క్రితం,

తిరిగి నేడు ఇల్లు కట్టించే ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతిపక్ష పార్టీలకు డిపాజిట్ కూడా దక్కకుండా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో చల్లా వీరయ్య చల్ల కవిత చల్లా రామ్మూర్తి, చల్ల నాగేశ్వరరావు చెల్లా వెంకటయ్య చల్లా శ్రీనివాస్ పల్లపు ప్రతాప్, పల్లపు ప్రసాద్
చల్లా గోపి మరియు తదితరులు పాల్గొన్నారు

# పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న జన్మదిన వేడుకల్లో పాల్గొన్న.రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ 7 (అక్షరంన్యూస్)

పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న జన్మదిన వేడుకలను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అయ్యప్పనగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కొత్తగూడెం నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల వెంకన్నను శాలువా, బొకేలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావుముఖ్య అతిధిగా పాల్గొని, ప్రసంగిస్తూ కాంగ్రెస్ పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తున్న వ్యక్తి వెంకన్న అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న, కొత్తగూడెం సొసైటీ అధ్యక్షులు మండే వీరహన్మంతరావు, సుజాతనగర్ మండల



కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, లేబర్ సెల్ చైర్మన్ సాదం రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ కొల్లు పద్మ, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు బాలినేని నాగేశ్వరరావు,వై . వెంకటేశ్వర్లు, కందుకూరి రాము, చింతా నాగరాజు, డిష్ నాగేశ్వరరావు, ఎస్ కె. చాంద్ పాషా, దారా చిరంజీవి, పులి సత్యనారాయణ, భూక్యా గిరిప్రసాద్, హెచ్ మధు, పాకలపాటి రొష్యయ్య చౌదరి, ఎస్ కె. బాషా, మాలోత్ కోటినాయక్, యర్రంశెట్టి మధు, మాజీ ఎంపిటిసి గణేష్, వాసుమల్ల సుందర్ రావు, గంధం యాదగిరి, ఓలపల్లి రాంబాబు, బండి నాగరాజు, గణేష్, శ్రీలత రెడ్డి, అరుణారెడ్డి, పిట్టల రామారావు, ఆవుల మధు, ఖాసీం, బాలస్వామి, జగదీశ్, బాలాజీ దాసు, ధర్మపురి ప్రసాద్, జూపూడి ప్రభాకర్, దేవీలాల్, మురళి నాయక్, యమ్మన మల్లిఖార్జున్, బాసు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మతల్లి గుడి ప్రాంగణంలో శివాలయం విగ్రహ ప్రతిష్ట పూజల్లో పాల్గొన్న..రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 7 (అక్షరంన్యూస్)

పాల్వంచ మండలం పరిధి జగన్నాధపురంలోని శ్రీ కనకదుర్గ దేవాలయం (పెద్దమ్మతల్లి గుడి) ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శివాలయంలో ఈ నెల 10 వ తేదీన విగ్రహ ప్రతిష్టాపన జరుగుతున్న సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం ప్రతిష్ఠామూర్తులకు జలాధివాసము కార్యక్రమం చేపట్టిన సందర్భంగా రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, దారా చిరంజీవి, పులి సత్యనారాయణ, శివ, తదితరులు పాల్గొన్నారు.



# త్యాగమూర్తి మాత రమాబాయి మహిళలకు ఆదర్శమూర్తి..

## మహిళా ప్రాంగణం అధికారి వేల్పుల విజేత

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 7 (అక్షరంన్యూస్ )

మాత రమాబాయి అంబేద్కర్ మహిళలకు ఆదర్శమూర్తి అని మహిళ ప్రాంగణపు అధికారి వేల్పుల విజేత కొనియాడారు. శుక్రవారం వీరనారీమణుల ఆశయ సాధన సమితి కార్యాలయ ఆవరణలో మాత రమాబాయి జయంతి కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. వీరనారి మణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో మాత రమాబాయి జయంతిని పురస్కరించుకొని , ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి





, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రమాబాయి సేవలను కొనియాడారు. మాత రమాబాయి తో పాటు ఇతర వీర నారి మణుల చిత్రపటాలకు కూడా పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో విజేత మాట్లాడుతూ తన భర్త డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాతగా మారే ప్రక్రియలో నిరంతరం ప్రోత్సాహం అందించిన రమాబాయి ధన్యజీవురాలని పేర్కొన్నారు. తన జీవితంలో అత్యధిక సంతానాన్ని కోల్పోయిన , నిరంతరం పేదరికం అనుభవిస్తూ కూడా తన భర్త అంబేద్కర్ ఉన్నతికి అనుక్షణం పాటుపడిన రమాబాయి జీవితం నుండి మనం ఎంతో పూర్తి పొందాల్సిన అవసరం ఉందన్నారు. వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షురాలు జ్యోతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రిటైర్డ్ సీఐ పొల్లూరు నాగయ్య , తెలంగాణ ఉద్యమకారుడు పాలకుర్తి కృష్ణ , వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి , లీగల్ అడ్వైజర్ షేక్. నజీమా , జిల్లా ఉపాధ్యక్షురాలు త్రివేణి , కార్యదర్శి స్పందన , సహాయ కార్యదర్శి కృష్ణవేణి నాయకులు విజయ ,ఝాన్సీ ,నాగమణి ,నాగేంద్ర, సంధ్య ,సుభద్ర ,భవాని, కవిత , సుశీల, లక్ష్మి ,లలిత ,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు రవీంద్ర నాయక్ ,అఖిల్, రామ్మూర్తి, నాగేశ్వరావు ,సంజీవరావు, జగదీష్ , గాయకుడు ఫక్రుద్దీన్ , రావుల వెంకట్ , ప్రకాష్ , వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు శాఖలో ఆర్మడ్ రిజర్వ్ విభాగం పాత్ర ప్రాధాన్యత గొప్పది

## : ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., కమీషనరేట్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ఘనంగా సాయుధ బలగాల డీ-మొబిలైజేషన్ పరేడ్ కవాతు ప్రాంగణం సెల్యూట్ బేస్ ను ఆవిష్కరించిన సీపీ

**జ్యోతి నగర్ ఎన్ టి పి సి ఫిబ్రవరి 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**







రామగుండం పోలీస్ కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో నూతనంగా పునరుద్దరణ చేసిన అర్మడ్ అధికారుల కార్యాలయాలు, సిబ్బంది బ్యారక్, ఎం. టి ఓ ఆఫీస్ వద్ద పోలీస్ వాహనాలు వాటర్ సర్వీస్ కోసం ఏర్పాటు చేసిన సర్వీసింగ్ పాయింట్ ప్రారంభోత్సవ కార్యక్రమం కోసం ముఖ్య అతిథి గా వచ్చిన రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) కి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం నూతనంగా పునరుద్దరణ చేసిన ఎం. టి. ఓ ఆఫీస్, ఆర్ఐ అడ్మిన్ మరియు ఆర్ ఐ హెూం గార్డ్స్ ఆఫీస్ , సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన నూతన బ్యారక్, బాత్ రూమ్స్ మరియు పరేడ్ గ్రౌండ్ లో సెల్యూట్ బేస్ ప్రాంగణాన్ని సిపి శిలాఫలకంతో ప్రారంభించారు. శాంతి భద్రతల పరిరక్షణలో సివిల్, ప్రధాన విభాగాలతో పాటు ఏఆర్ విభాగం కూడా ఎంతో సమర్థవంతంగా పనిచేస్తోందని సీపీ పేర్కొన్నారు. ఎన్నో సమస్యాత్మక పరిస్థితుల్లో, పండుగల బందోబస్తు, ఎన్నికల బందోబస్తు నిర్వహణ, గణేష్ నిమజ్జనం ఊరేగింపు వంటి విధుల నిర్వహణలో ఆర్మ్డ్ రిజర్వు పోలీసుల కృషి ఎంతో ఉందని అభినందించారు. ఈరోజు కమీషనరేట్ పోలీసు హెడ్ క్వార్టర్స్ లో నందు 15 రోజుల పాటు సాగిన కమీషనరేట్ అర్మడ్ రిజర్వ్ సిబ్బంది మొబిలైజేషన్ ముగింపు కార్యక్రమం లో పోలీస్ కవాతులో గౌరవ రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా కమీషనరేట్ అర్మడ్ సిబ్బంది నుండి సీపీ గారు గౌరవ వందనాన్ని స్వీకరించారు. 05 ప్లటూన్లతో ఏర్పాటు చేసిన ఈ పరేడ్ నకు ఆర్ ఐ అడ్మిన్ దామోదర్ గారు ప్లటూన్ కమాండెర్ గా వ్యవహరించారు. పదిహేను రోజుల పాటు జరిగిన ఢీ - మొబిలైజేషన్ కార్యక్రమంలో ఇండోర్, ఔట్డోర్, ఫైరింగ్ ప్రాక్టీస్ లో పాల్గొన్నారని ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్ గారు సీపీ కి వివరించారు. అనంతరం ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... పోలీస్ అధికారులు, సిబ్బంది సంక్షేమమే ప్రథమ కర్తవ్యంగా మీకోసం నేనున్నానని అన్నారు. పోలీసులు క్రమశిక్షణ తో పాటు శారీరక దృఢత్వం అలవాటు పడుతుంది చెప్పారు. ఆర్మడ్ రిజర్వ్ సిబ్బంది మొత్తం ఒకే దగ్గరకు వచ్చి శిక్షణా సమయంలో నేర్చుకున్న అంశాలను మరోసారి గుర్తు చేసుకునే అవకాశం మొబిలైజేషన్ ద్వారా కలుగుతుందని అన్నారు. పోలీసుశాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ కలిగి ఉండాలని, భాద్యతగా తమ విధులను నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందించాలని సూచించారు. ఈ మొబిలైజేషన్ కార్యక్రమం ద్వారా శారీరక దృడత్వంతో పాటు మానసిక ఉల్లాసం కూడా లభిస్తుందని అన్నారు. అనంతరం అక్కడ పాల్గొన్న అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే అట్టి సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపడతామని తెలియజేశారు. నిరంతరం విధులలో ఉండే పోలీసు అధికారులు, సిబ్బందికి వ్యక్తిగత, కుటుంబపరమైన, శాఖాపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లపుడూ ముందుంటామని వివరించారు. ఈ డీ-మొబిలైజేషన్ పరేడ్ కార్యక్రమాన్ని సుందరంగా ఏర్పాటుచేసిన అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి చేతన ఐపిఎస్., మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్., అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు., స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, గోదావరిఖని ఏసీపీ ఎం రమేష్, ట్రాఫిక్ ఏ సి పి జానీ నరసింహులు, ఏ ఆర్ ఎస్ సి పి ప్రతాప్, ఏ ఓ శ్రీనివాస్, ఆర్ఐ దామోదర్, వామన మూర్తి, మల్లేశం, సంపత్, ఇన్స్పెక్టర్ లు, సీఐలు, సిపిఓ సిబ్బంది, వివిధ వింగ్స్ అధికారులు సిబ్బంది, ఏ ఆర్ మరియు స్పెషల్ పార్టీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# సింగరేణి పరిరక్షణ ఉద్యమం చేపడుతాం

**కొత్త గనులు రాకుంటే మనుగడ కష్టం. సింగరేణి కి బకాయిలు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలి.**

**ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ పేరు తో యాజమాన్యం సమస్యలు పరిష్కరించడం లేదు.**

**యాజమాన్యం, ప్రభుత్వం పై మండిపడ్డ సీతారామయ్య, రాజ్ కుమార్**




**జ్యోతి నగర్ ఎన్ టి పి సి ఫిబ్రవరి 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సింగరేణి లో కార్మికుల హక్కుల కోసం, సంస్థ రక్షణ కోసం సింగరేణి వ్యాప్తంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆధ్వర్యంలో త్వరలో సేవ్ సింగరేణి' పేరు తో ఉద్యమాలు చేస్తామని గుర్తింపు సంఘం ఏఐటియుసి అధ్యక్ష, కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్ తెలిపారు. శుక్రవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన ప్రెస్ మీట్ లో వారు మాట్లాడుతూ సింగరేణి లో ఏడవ సారి గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి సంవత్సరం గడిచినా, యాజమాన్యం ఇప్పటి వరకు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కాలానుగుణంగా జరిగే స్ట్రక్చర్, జేసిసి, సి అండ్ ఎండి లెవెల్ మీటింగ్ లు జరపడం లో యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తుందని వారు ఆరోపించారు. ఏఐటియుసి గెలిచిన తరువాత ముఖ్య మైన కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సి అండ్ ఎండి లెవెల్ మీటింగ్ ఏర్పాటు చేయాల్సి ఉండగా, చేయకుండా ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ పేరు తో యాజమాన్యం సమావేశాలు ఏర్పాటు చేయకుండా కాలయాపన చేస్తుందని వారు ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం మొన్న జరిపిన అసెంబ్లీ సమావేశాలకు లేని ఎన్నికల కోడ్ సింగరేణి లో జరిగె సమావేశాలకు ఎక్కడిదని వారు ప్రశ్నించారు. సింగరేణి లో గత పది సంవత్సరాలుగా కార్మికుల సమస్యలు పరిష్కారం కాకుండా పెండింగ్ లో ఉన్నాయని, గత గుర్తింపు సంఘం టిబిజికేఎస్, బిఆర్ఎస్ లు పరిష్కరించక పోవడం వల్ల 2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెసు పార్టీ కి కోల్ బెల్ట్ ప్రాంతంలో, గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటియుసి గెలిపించారని వారు పేర్కొన్నారు. గత ప్రభుత్వం సింగరేణి లో వేలు పెడితే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కాలు పెట్టి మొత్తం సింగరేణి ని రాజకీయ జోక్యం చేసుకుని కార్మిక సంఘాల ను పక్కన పెట్టి, గెలిచిన ఎమ్మెల్యే, ఎం.పి లతో సంస్థ అభివృద్ధికి విఘాతం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. గతంలో సింగరేణి నష్టాల్లో ఉండి బిఐఎఫ్ఆర్ కు పోతే ఏఐటియుసి ముందుండి కార్మికుల ను చైతన్య పరిచి ఉత్పత్తి ని పెంచి లాభాల్లో కి తీసుకెళ్ళి పది శాతం లాభాల్లో వాటా నుంచి 33 శాతం నేడు కార్మిక వర్గం లబ్ది పొందుతున్నారు ఇది ఏఐటియుసి సాధించిన హక్కు అని వారు పేర్కొన్నారు. యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం మాట వింటూ సింగరేణి ని ధ్వంసం చేసే విధంగా వ్యవహరిస్తుందని వారు ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం, యాజమాన్యం విధానాల వల్ల తెలంగాణ లో సింగరేణి కనుమరుగయ్యే పరిస్థితి కనపడుతుందని, సింగరేణి లో జరుగుతున్న పరిణామాల పై సింగరేణి వ్యాప్తంగా కార్మికులకు వివరించి 'సేవ్ సింగరేణి' పేరు తో ఉద్యమాలు చేస్తామని , సంస్థ ను, కార్మికుల హక్కులను కాపాడుకునేందుకు ఏఐటియుసి ముందుంటుందని వారు తెలిపారు. యాజమాన్యం ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ తో సంబంధం లేకుండా తక్షణమే సి అండ్ ఎండి లెవెల్ మీటింగ్ ఏర్పాటు చేసి కార్మికుల ముఖ్యమైన సమస్యలైన మారుపేర్లు, విజిలెన్స్ బాధితుల సమస్య, స్వంత ఇంటి పథకం అమలు, పెర్క్స్ పై ఆదాయపు పన్ను మినహాయింపులు, ఉద్యోగులకు పదోన్నతులు, తదతర సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. సింగరేణి కి డైరెక్టర్ లను వెంటనే నియమించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణి కి రాష్ట్ర ప్రభుత్వం బాకీ పడ్డ 33 వేల కోట్ల రూపాయలను వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఓపెన్ కాస్ట్ లలో బొగ్గు ను ప్రైవేటు వారితో తీయవద్దని, పర్మనెంట్ కార్మికుల తో తీయించాలని వారు డిమాండ్ చేశారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి నాయకులు ఎల్ ప్రకాష్, వై.వి.రావు, కే.స్వామి, ఆరెల్లి పోషం, కందుకూరి రాజారత్నం, జూపాక రాంచందర్, ఎస్ వెంకట్ రెడ్డి, మానాల శ్రీనివాస్, సోహెల్, ఆకునూరి శంకరయ్య, సిర్ర మల్లికార్జున్, నాయిని శంకర్, ఎం.ఎ.గౌస్, బోయిన స్వామి, వేముల అశోక్, తాళ్ళపెల్లి శ్రీనివాస్, ఆకుల సురేష్, జే.దేవయ్య, నంది నరేశ్, పడాల కనకరాజు, పర్లపెల్లి రామస్వామి, ఆర్. రాజేశ్వర్ రావు, బి.ఆర్.కె. రెడ్డి, వినయ్, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక



**మహబూబాబాద్ జిల్లా / కొత్తగూడ/ఫిబ్రవరి 7( అక్షరం న్యూస్)**

మహబూబాబాద్ జిల్లా ములుగు నియోజకవర్గ కొత్తగూడ మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఓటాయి టిఆర్ఎస్ పార్టీకి చెందిన చెన్నూరి సోమయ్య, చెన్నూరి విజయ్ పోలే రాజు ఆ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు వీరికి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క వారి ఆదేశాల మేరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు కుంజ కుసుమాంజలి సూర్య గారు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య సుంకరబోయిన మొగలి కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ రూప్ సింగ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల సారంగపాణి ఓటాయి గ్రామ కమిటీ అధ్యక్షులుబోయినేని ప్రశాంత్ రెడ్డి కొత్తగూడ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులునోముల ప్రశాంత్ యాదవ్ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి మల్లెల రణధీర్ కొత్తగూడ మాజీ సర్పంచ్ తుర్స దామోదర్ మండల యూత్ నాయకులు చొప్పరి కుమార్ కందుల సందీప్ సోషల్ మీడియా %డ% పార్టీ ఎన్రోలర్ ఎరుకల రాజ్ కుమార్ పున్నం కుమార్ సాయి ఎల్లయ్యభాస్కర్ రెడ్డి వెంకటేష్ పరుషరాములు పాల్గొన్నారు

**రెండు లక్షల రుణమాఫీ చేయాలి డిమాండ్ చేస్తూ...**

## తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 7 (అక్షరంన్యూస్)**

తల్లాడ మండలం కుర్నవల్లి ఐఓబి బ్యాంక్ పరిధిలో ఉన్న గ్రామాల రైతులు ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ తమకు ఇప్పటివరకు రాలేదని కుర్నవల్లి ఐఓబి బ్యాంకు ముందు తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం వాగ్దానం చేసి కొద్ది మంది రైతులకు రుణమాఫీ చేసి అందరికీ చేసినట్లు ప్రభుత్వం ప్రకటిస్తుందని ప్రతి గ్రామంలో రుణమాఫీ కాని రైతులు ఉన్నారని ఇప్పటికైనా ప్రభుత్వం రుణమాఫీ కానీ రైతులను గుర్తించి వారికి రుణమాఫీ అందేలా కృషి చేయాలని లేనిచో రుణమాఫీ కాని రైతులను సమీకరించి రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు ఆదూరి జీవరత్నం కొమ్మినేని ఆదినారాయణ వర కిషోర్ రెడ్డి నరసింహారావు కట్ట దుర్గారావు ఐలూరు రామకృష్ణారెడ్డి చలపతి రెడ్డి రామిరెడ్డి వెంకట శేశిరెడ్డి సత్యనారాయణరెడ్డి ఐలూరి రామిరెడ్డి శీలం కృష్ణారెడ్డి ఎక్కిరాల పుల్లయ్య ఐలూరి కోటిరెడ్డి బొగ్గుల లింగారెడ్డి పోపూరి రేణుక ఆదూరి యాకోబ్ తదితరులు పాల్గొన్నారు.

## వీరాస్వామి కుటుంబానికి అటవీ అధికారుల వితరణ



**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ ఫిబ్రవరి 7 (అక్షరం న్యూస్)**

గంగారం అటవీ శాఖ లో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ముడిగా వీరాస్వామి ఇటీవల అనారోగ్యం తో మరణించిన విషయం అందరికి తెలిసిందే ఇతని కుటుంబానికి ఎలాగైనా తోడ్పాటును అందించాలనే ఉద్దేశంతో గంగారం అటవీశాఖలో పనిచేస్తున్న బీట్ ఆఫీసర్లు సెక్షన్ ఆఫీసర్లు డీర్వోలు రెంజర్ ఇతర అధికారులందరూ తమవంతు సాయంగా ఒక లక్షా పదివేల రూపాయలు ఇండియన్ బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేసి అట్టి బాండ్ ను ఈ రోజు గంగారం పెద్దలు బుర్కా వెంకటయ్య, యాదగిరి ల సమక్షంలో వీరాస్వామి భార్య శోభారాణి కి అందివ్వడం జరిగింది ఈకార్యక్రమంలో నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు

## రైతులకు, ఖాతాదారులకు ప్రభుత్వం అందించే రుణాలను అర్హులైన లబ్ధిదారులందరికీ అందించాలి..

**చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు..**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 7 (అక్షరంన్యూస్)**

తల్లాడ జిల్లాకేంద్ర సహకార బ్యాంకును డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరావు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా బ్యాంకులో ఆయన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. డిసిసిబి మేనేజర్ రమ్యశ్రీని పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు, ఖాతాదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అందించే రుణాలను అర్హులైన లబ్ధిదారులందరికీ అందే విధంగా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మేనేజర్ రమ్యశ్రీ, బ్యాంకు సిబ్బంది మురళీమోహన్ రావు ఉన్నారు.

# కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం.!

### జే వీ చలపతి రావు. సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

**జ్యోతి నగర్ ఎన్ టి పి సి ఫిబ్రవరి 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



గోదావరిఖని. ఐ ఎఫ్ టీ యు కార్యాలయంలో సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది.
ఈ సమావేశంలో సీపీఐ (ఎం ఎల్)న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జే వీ. చలపతి రావు. మాట్లాడుతూ బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేస్తుందని, భారత రాజ్యాంగాన్ని ఖూనిచేస్తూ,ప్రజల మధ్య భావోద్వేగాలనీరెచ్చగొడుతుందని వారు అన్నారు.మతం వ్యక్తిగతమని, కానీ మతం పేరుతో రాజకీయాలు చేయడం సరికాదన్నారు.కులం ,మతం, ప్రాంతం పేరుతో పాలక వర్గ పార్టీలు ప్రజల ఆలోచనలు వక్రమార్గం పట్టిస్తున్నాయని అన్నారు.మహిళలు దళితులు ఆదివాసీల మీద దాడులు దౌర్జన్యాలు అత్యాచారాల పట్ల మోడీ ప్రభుత్వానికి ఎటువంటి పట్టింపు లేదని నేరస్తులు మైనారిటీ మతాలకు చెందినవారు అయినప్పుడు మాత్రమే మతం రంగు పులిని ఘర్షణలు సృష్టిస్తున్నారన్నారు.కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాల పట్ల ప్రజలను చైతన్యం చేయడానికి మతసామరాస్యాన్ని కాపాడటమే లక్ష్యంగా ముందుకు సాగాలని ప్రజా సమస్యలు, పౌర హక్కులు, లౌకిక ప్రజాస్వామ్యం, సామరస్యం, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం, నిరంకుశ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా మతోన్మాదం,కులో న్మాదం, రాజకీయాలకు తెలంగాణలో స్థానం లేదని చాటి చెప్పాలన్నారు.ఈ ఆర్ఎస్ఎస్ బిజెపి మతోన్మాదానికి వ్యతిరేకంగా రాష్ట్రంలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి తెలంగాణ ప్రజలకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్ర, రాష్ట్ర.ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల కు వ్యతిరేకంగా పోరాడాలి పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా నాయకులు ఈ నరేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఐ ఎఫ్ టీ యు జాతీయ ప్రధాన కార్యదర్శి టి శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఐ కృష్ణ, ఎం శ్రీనివాస్, ఏ వెంకన్న, ఈ రామకృష్ణ,మేరుగు చంద్రయ్య, కొల్లూరి మల్లేష్, ఈ రాజేందర్,గుండేటి మల్లేశం, ఐ రాజేశం, ఎం దుర్గయ్య, ఎడ్ల రవికుమార్, ఆరు ముళ్ళ. తిరుపతి, స్వామి,ఎం కొమరయ్య, ఎస్ తిరుపతి, శేఖర్, ఎస్ ప్రసాద్, కే ధర్మేందర్, ఈ మంగ దితరులతో పాటు 100 మంది. పాల్గొన్నారు.

## ఏఎస్ఐ సన్మానించిన సమాజ అవగాహన సేవ సమితి సభ్యులు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఫిబ్రవరి 07 అక్షరం న్యూస్:**
రామగిరి పోలీస్ స్టేషన్లో నూతనంగా విధుల్లోకి చేరిన ఏఎస్ఐ కనకం స్వామిని శుక్రవారం రామగిరి మండలం సెంటినరీ కాలనీలో సమాజ అవగాహన సేవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నూనె రాజేశం శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాజేశం మాట్లాడుతూ మీరు ఈ సమాజానికి అంటిన రుక్మదలను తొలగించడం కోసం ముందుకు సాగుతూ అదికార అవినీతి అంతం చేయడానికి మీరు కృషి చేయాలని సమసమాజా నిర్మాణానికి పాటు పడాలని విశ్వశాంతికి మారుపేరుగా నిలవాలనిమీరు ఇంతకు ఇంతై వటుడింతై అన్నట్లుగా మీరు ఎంత గానో ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కవి రచయిత సోషల్ వర్కర్ ఉపాద్యక్షులు కె కళాధర్ రెడ్డి, సభ్యులు వేగోళం మల్లయ్య, కొండ సమ్మయ్య, కారుపాకల నర్సయ్య, కోరుకొప్పుల సదానందం తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాంతారావు



**మద్నూర్ /ఫిబ్రవరి 07(అక్షరం న్యూస్ -కామారెడ్డి )**
మద్నూర్ మండల కేంద్రంలోని వివాహ కార్యక్రమం లో జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు పాల్గొన్నారు. శుక్రవారం రోజున లింబుర్ గ్రామానికి చెందిన తుకారాం సక్కన్వార్ కుమారుడు లక్ష్మణ్ యొక్క పెండ్లి మైథిలి ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ పెళ్లి వేడుకలకు ముఖ్య అతిథిగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. వధువు డిపాలి, వరుడు లక్ష్మణ్ కు పెళ్లి శుభాకాంక్షలు తెలుపతు వారికి ఆశీర్వాదలు అందించడం జరిగింది. పెండ్లి వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే కాంతారావు కు మండపంలో శాలువా, పుష్ప గుచ్చం అందించి అభినందించడం జరిగింది. పెళ్ళికి హాజరైన వారు ఎమ్మెల్యే కాంతారావు తో కలిసి మాట్లాడటం జరిగింది. పెండ్లి వేడుకల్లో ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దరస్వర్ సాయిలు, రాజు పటేల్, యుత్ మండల అధ్యక్షుడు హన్మంత్ యాదవ్,, సాయి పటేల్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో కృషి చేయాలి...





**.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీలి రామగుండం ఎస్సి బాలికల గురుకులంలో నైట్ హాల్ట్ నిర్వహించిన అదనపు కలెక్టర్**

**జ్యోతి నగర్ ఎన్ టి పి సి ఫిబ్రవరి 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

విద్యార్థినుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో కృషి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ అన్నారు.శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ రామగుండం ఎస్సి బాలికల గురుకులంలో నైట్ హాల్ట్ నిర్వహించారు.ఎస్సీ బాలికల గురుకులంలో డార్మెంటరీ, క్లాస్ రూమ్, పారిశుధ్య నిర్వహణ, భోజన హాల్, వంట గది, వంట సామాగ్రి భద్ర పర్చే ప్రదేశాలను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. పిల్లలతో మాట్లాడి హాస్టల్లో అందిస్తున్న భోజనం నాణ్యత, పారిశుధ్య నిర్వహణ , విద్య బోధన వంటి వివరాలను ఆరా తీశారు.ఈ సందర్భంగా లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ,లి జిల్లా లోని గురుకులాలు , రెసిడెన్షియల్ పాఠశాలలు, కస్తూరిబా గాంధీ విద్యాలయాల నిర్వహణను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు పర్యవేక్షించాలని ప్రభుత్వం ఆదేశించిందని, ఆ ఆదేశాల మేరకు బాలికల రెసిడెన్షియల్ స్కూల్లో నైట్ హల్ట్ కార్యక్రమాన్ని పెద్దపల్లిలో చేపట్టడం జరిగిందని అన్నారు.రామగుండం ఎస్సి బాలికల గురుకులంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. బాలికలకు ప్రభుత్వం నిర్దేశించిన కామన్ మెన్యూ ను తప్పనిసరిగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. రాబోయే 10వ తరగతి, ఇంటర్ పరీక్షల దృష్ట్యా స్టడీ అవర్స్ నిర్వహించాలని అన్నారు. పిల్లలు కూడా హస్టల్ లో ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ బాగా చదువుకో వాలని అదుపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నూతన వధువు వరులను ఆశీర్వదించిన శీను బాబు



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఫిబ్రవరి 07 అక్షరం న్యూస్:**
రామగిరి మండల రత్నాపూర్ గ్రామ లోని లక్ష్మి గార్డెన్స్ లో శుక్రవారం నాగేపెల్లి గ్రామానికి చెందిన నిడిగొండ రాజేశ్వరి - కీర్తిశేషులు సాంబయ్య ల కూతురు లలిత మధుకర్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గుడి అభివృద్ధికి సహకరిస్తా...

**కలకొడిమ ఆంజనేయ స్వామి ఆలయ ని సందర్శించిన..**
**బిజెపి ఖమ్మం నల్గొండ వరంగల్ జిల్లాల ఎండోమెంట్ అధికారి సుదర్శన్ ప్రసాద్ తివారి.**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 7 (అక్షరంన్యూస్)**
బిజెపి తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో దేవాలయాల సందర్శనలో భాగంగాతల్లాడ మండల పరిధిలోని కలకొడిమ విచ్చేసిన సుదర్శన్ ప్రసాద్ తివారి ఎండోమెంట్ అధికారులతో మాట్లాడి గుడి నిర్మాణ అభివృద్ధికి ఎండోమెంట్ సంస్థ నుంచి నిధులు మంజూరు అయ్యే విధంగా చూస్తానని తెలిపారు. ముందుగా ఆయనకు ఆలయ అర్చకులు తన స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా సంగీతం శ్రీనివాసరావు సుదర్శన్ ప్రసాద్ తివారిని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల అధ్యక్షులు చల్లా నాగులు, తల్లాడ మండల ఉపాధ్యక్షులు సంగీతం సాయిచంద్, మండల నాయకులు రాయల రమేష్,పులి వెంకటేశ్వర్లు, చౌడ నాగేశ్వరరావు, జి గురునాథం, కటికి నరసింహ, గ్రామ పెద్దలు వడ్డే వెంకటేశ్వరావు, భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక



**మహబూబాబాద్ జిల్లా / కొత్తగూడ/ఫిబ్రవరి 7( అక్షరం న్యూస్)**
మహబూబాబాద్ జిల్లా ములుగు నియోజకవర్గ కొత్తగూడ మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఓటాయి టిఆర్ఎస్ పార్టీకి చెందిన చెన్నూరి సోమయ్య, చెన్నూరి విజయ్ పోలే రాజు ఆ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు వీరికి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క వారి ఆదేశాల మేరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు కుంజ కుసుమాంజలి సూర్య గారు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య సుంకరబోయిన మొగిలి కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ రూప్ సింగ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల సారంగపాణి ఓటాయి గ్రామ కమిటీ అధ్యక్షులుబోయినేని ప్రశాంత్ రెడ్డి కొత్తగూడ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులునోముల ప్రశాంత్ యాదవ్ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి మల్లెల రణధీర్ కొత్తగూడ మాజీ సర్పంచ్ తుర్స దామోదర్ మండల యూత్ నాయకులు చొప్పరి కుమార్ కందుల సందీప్ సోషల్ మీడియా - పార్టీ ఎన్రోలర్ ఎరుకల రాజ్ కుమార్ పున్నం కుమార్ సాయి ఎల్లయ్యభాస్కర్ రెడ్డి వెంకటేష్ పరుషరాములు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇల్లు నమూనా ప్రారంభం

**త్వరలో నేరవేరానున్న పేద ప్రజల సొంతంటి కల**



**మహబూబాబాద్ జిల్లా/ కొత్త గూడ/ ఫిబ్రవరి 7 (అక్షరం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ లను ప్రజలపాలన భాగంగా ప్రతి పేదవాడికి సొంతంటీ ని నిర్మిస్తామని అనే నినాదంతో ఎన్నికలో గెలిచిన కాంగ్రెస్ పార్టీ అందుకు అనుగుణంగా ప్రజా పాలన సాగిస్తుంది అందులో భాగంగా శుక్రవారం రోజు కొత్తగూడ మండలం కేంద్రం లోని ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో హౌసింగ్ %రాజు% లు జగదీశ్ లాలసాబ్ మండల అధికారుల కలిసి ఇందిరమ్మ ఇల్లు నమూనా కు ముగ్గు పోయడం జరిగింది ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య గారు పాల్గొని మాట్లాడుతు పేద ప్రజలు ఎన్నాళ్ళుగానో ఎదురుచూసిన ఇందిరమ్మ ఇండ్లు త్వరలో గ్రామ గ్రామన ప్రారంభం జరుగుతుందని అని అన్నారు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్ల నారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు బోయినేని ప్రశాంత్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ సెక్రటరీ నోముల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

## పాలడుగు గ్రామాలో గౌడ్ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం ని ప్రారంభించిన...

**ఎక్సైజ్ ఆఫీసర్స్ మేడిపల్లి సాయిరాం, నల్లాల రతన్ ప్రసాద్**
**గౌడ కులస్తులందరూ సభ్యత్వం కలిగి ఉండాలి...**
**డాక్టర్ కేశగాని రాజశేఖర్ గౌడ్**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ వైరా/ ఫిబ్రవరి 7 (అక్షరంన్యూస్)**
వైరా మండల పరిధిలోని పాలడుగు గ్రామంలో డాక్టర్ కేశగాని రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామంలో గౌడ ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేసి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న గౌడ కుటుంబాలకు రావలసిన రాయితీలు వెంటనే కోరారు. పాలడుగులో ప్రారంభమైన సభ్యత్వ నమోదు జిల్లాలో ఉన్న గౌడ కులస్తులందరూ సభ్యత్వం కలిగి ఉండాలన్నారు. ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎక్సైజ్ ఆఫీసర్స్ మేడిపల్లి సాయిరాం, నల్లాల రతన్ ప్రసాద్ లు హాజరై హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దలు కోసూరిపెద్ద వెంకయ్య, చిన్న వెంకయ్య, పొట్టపల్లి శ్రీనివాసరావు,కేశ గాని నరసింహారావు,కేశగాని చంద్రశేఖర్, కోసూరు కృష్ణ, కోసూరి గోపాలకృష్ణ,కోసూరి రామకృష్ణ కోసూరి వెంకటరమణ, వద్దెబోయిన శ్రీను, వడ్డే బోయిన ప్రసాద్,తోట ప్రభాకర్ తోట చలపతి, కేసగాని వెంకటేశ్వరరావు, కేశగాని వెంకన్న, కేశగాని సురేష్,కేశగాని నరేష్, పొట్లపల్లి చిన్న ఆగయ్య, పొట్లపల్లి గోవిందరావు, కోసూరు చిన్న కృష్ణ, కోసూరి సాయి తదితరులు పాల్గొన్నారు.

## కవి గాయక రచయితలారా విప్లవ రచయితల సంఘం సభలను విజయవంతం చేయండి.

**-బాలసాని రాజయ్య కన్వీనర్ విరసం కరీంనగర్ ఉమ్మడి జిల్లా**

**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 7 అక్షరం న్యూస్**



ఫిబ్రవరి,8,9, తేదీలలో కర్నూల్లో జరిగే విరసం ఈసారి సాహిత్య పాఠశాల ఇతివృత్తం కామ్రేడ్ సాయిబాబా సందర్భం సంక్షోభ కాలంలో సాహిత్యకారుల పాత్ర పై విరసం 24వ సాహిత్య పాఠశాలలో ఈ కాలం విసురుతున్న సవాలను గుర్తించి ఎదుర్కోవడానికి తగిన వ్యూహం సిద్ధం చేసుకుని ఆచరణలోకి దిగమని చరిత్ర ఒత్తిడి చేస్తున్న సందర్భం ఇది. నిజానికి విరసం ఆవిర్భావ కాలములో కంటే ఇవాళ అనేక సంక్షోభాలు ప్రజల్ని చుట్టుమట్టాయి పీడిత సమూహాల సమస్యల పరిష్కారానికి అనేక ప్రజాస్వామ్య చైతన్యాలు పోరాటాలు ముందుకు వచ్చాయి ఈ సంక్షోభ కాలంలో రచయితలు కళాకారులు బుద్ధి జీవులు తమ సామాజిక రాజకీయ ఆచరణ తాజాగా పునర్విచించుకోవాల్సి ఉందిరచయితలుగా బుద్ధి జీవులుగా సమాజాన్ని కాపు కావలసిన బాధ్యత సాహిత్యకారులదే. ప్రత్యామ్నాయ నిర్మాణాల కోసం ప్రజలు చేస్తున్న పోరాటాలకు అండగా నిలబడాల్సింది రచయితలు కార్పొరేట్ హిందూ రాష్ట్ర కు సనాతన మానసికకు భిన్నమైన వ్యక్తులను వ్యక్తీకరణలను రాజకీయ ప్రజా నిర్మాణాలను తుదముట్టిచ్చేందుకు ఆశిస్తూ చేస్తున్న ఈ అంతర్ యుద్ధంలో రచయితల కంటే బుద్ధి జీవుల కంటే కీలక పాత్ర నిర్వహించగల వారు ఎవరున్నారు. ఫాదర్స్ స్టాన్ స్వామి, నర్మదా ,ప్రొఫెసర్ సాయిబాబా ఈ పోరాటంలో అద్భుతమైన నమూనాలు అందించే వెళ్లిపోయారు. అలాంటి వేల మంది ప్రజలు హిందు పాసిస్ట్ వ్యతిరేక పోరాటంలో ప్రాణ త్యాగాలు చేశారు వేలాది మంది జైల్లో మగ్గుతున్నారు అక్రమ కేసులు ఎదుర్కొంటున్నారు పాసిష్ఠ వ్యతిరేకంగా రచన ప్రసంగం ప్రచురణ ప్రచారం చేసి ఎందరో నిత్యం బెదిరింపులను అనుభవిస్తున్నారు. ఇలాంటి సందర్భంలోఈ పాఠశాలలో మేదో సృజనా రంగాలపై పాసిస్టు దాడి కార్పొరేట్ ప్రయోజనాలపై సంక్షోభాన్ని ఎదుర్కోవడంలో రచయితల దృక్పథాల వైఖరులపై ,విప్లవోద్యంపై పాసిస్టి యుద్ధం రచయితలు, బుద్ధి జీవుల పాత్ర నిర్వహించడం అవసరం. ఈ ఫాసిస్టు అణిచివేతకు దోపిడీకి కుట్రలకు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తెలుగు సాహిత్య మేధో రంగాలను మరింత సమాయత్వం అవసరం మిలిటెన్సీ పెంచమని సాయిబాబా స్ఫూర్తి మనందరినీ ప్రేరేపిస్తున్నాయి.

## మాస్టిన్ సంఘం రాష్ట్ర అధ్యక్షునికి సన్మానం



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, ఫిబ్రవరి 7 అక్షరం న్యూస్:**
మండల కేంద్రానికి చెందిన దంతనపల్లి చిన్న స్వామి ఇటీవలే మాస్టిన్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన విషయం తెలిసిందే శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహ ఆవరణలో దంతనపల్లి చిన్నస్వామిని మాస్టిన్ రాష్ట్ర అధ్యక్షులు అయిన సందర్భంగా కాల్వ శ్రీరాంపూర్ మండల మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ శాల్వాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ దంతనపల్లి చిన్న స్వామి భవిష్యత్ లో మాస్టిన్ కులవర్గ అభివృద్ధి కోసం పోరాడే వ్యక్తి అని ఇలాంటి వ్యక్తి రాష్ట్ర స్థాయిలో ఉండటం శ్రీరాంపూర్ గ్రామానికి గర్వ కారణం అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల రాజేందర్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రామగల్ల సురేష్, దంతనపల్లి రాజు, దంతనపల్లి సంతోష్, పాల శంకర్, రాజయ్య, శ్యాం తదితరులు పాల్గొన్నారు

## మద్నూర్ బీజేపీ పార్టీ మండల అధ్యక్ష్యుడిగా తుకారం నియామకం

**మద్నూర్ /ఫిబ్రవరి 07(అక్షరం న్యూస్ -కామారెడ్డి )**
కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల బీజేపీ పార్టీ అధ్యక్ష్యుడిగా తెప్పవార్ తుకారం నియామకం కావడం జరిగింది. బీజేపీ పార్టీలో తుకారం మంచి కార్యకర్తగా గుర్తింపు పొందటం తో మరోసారి బీజేపీ పార్టీ మండల అధ్యక్ష్యుడిగా నియామకం చేయడం తో బీజేపీ పార్టీ శ్రేణులు తుకారం కు అభినందనాలు తెలుపడం జరిగింది. జుక్కల్ మాజీ ఎమ్మెల్యే అరుణ తార, మాజీ ఎంపీ బిబి పాటిల్, కామారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు నీలం రాజు కు ప్రత్యక ధన్యవాదములు తెప్పవార్ తుకారం తెలిపారు. నా పై నమ్మకం తో మండల బాధ్యతలు అప్పగించడం తో బీజేపీ పార్టీ బలోపేతం కొరకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.



## రిటైర్డ్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఫిబ్రవరి 07 అక్షరం న్యూస్:**
సింగరేణి రిటైర్డ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి పలువురిని కలవడం జరిగిందని అధ్యక్షుడు గౌతమ్ శంకరయ్య తెలిపారు.సింగరేణి ఆల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బీఎంఎస్ఎస్ అనుబంధ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియషన్ సెక్రటరీ యం రమాకాంత్ మరియు బి ఎం ఎస్ సింగరేణి విభాగం అధ్యక్షులు యాదగిరి సత్తయ్య ని కలిసి సింగరేణి ఫెన్షనర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారి దృష్టికి తీసుకు పోవడం జరిగింది. అనేక నష్టాలతో సతమతమవుతూ ఉన్న సింగరేణిని,ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి యాజమాన్యం యొక్క ఆదేశాలతో పని చేసి తెలంగాణ అభివృద్ధి లో భాగస్వామ్యం మయి భారత దేశానికి వెలుగులు ఇచ్చి మరియు అనేక లాభాలు వచ్చే విధంగా 30నుండి 40 సంవత్సరాలు సింగరేణి లో పనిచేసి పదవిరమణ పొందిన ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు చాలి చాలని పెన్షన్, సరియిన వైద్యం అందక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలియ చేస్తూ ఈ క్రింది సమస్యలు వెంటనే పరిష్కరించాలని వినతి పత్రం ఇవ్వడం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగరేణి ఆల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గౌతం శంకరయ్య,ప్రధాన కార్యదర్శి పట్నం సత్యనారాయణ, ఉపాధ్యక్షులు వేగోలపు మల్లయ్య,సంయుక్త కార్యదర్శి తోట మొండయ్య,ట్రెసరర్ వంగా రాజసమ్మయ్య, నాయకులు కొండ సమ్మయ్య,ప్రతాప్ రెడ్డి,కి పి యచ్ ఐలయ్య,నూనె రాజేశం,వేపచెట్టు రాజయ్య, బండారి రాజయ్య,కే సంపత్ కుమార్,మంతిని పోషం పాల్గొన్నారు.

## ట్రాన్స్ఫార్మర్లు దొంగతనం జరగకుండా జాగ్రత్తలు వహించండి

### -గోదావరిఖని టూ టౌన్ ఎస్సై సురేష్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఫిబ్రవరి 07 అక్షరం న్యూస్:**
విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు దొంగతనం జరగకుండా చూసుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గోదావరిఖని టూ టౌన్ ఎస్సై సురేష్ అన్నారు. శుక్రవారం గోదావరిఖని టూ టౌన్ సిఐ నక్క ప్రసాదరావు ఆదేశాల మేరకు రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలో గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఇప్పటివరకు చాలా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు దొంగతనం అయ్యాయని దీంతో రైతులకు నష్టం వాటిల్తోందని పేర్కొన్నారు . కేవలం వేల సంఖ్యలో వైర్ దొంగతనం చేస్తే లక్షలాది రూపాయలు రైతులు పంటలు ఎండిపోయిన నష్టపోవాల్సి వస్తుందని అన్నారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే 100 నెంబర్కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని అన్నారు. రాత్రి వేళల్లో రైతులు సైతం గస్తీ తిరుగుతూ ట్రాన్స్ఫార్మర్లపై దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ మహేందర్ రెడ్డి లైన్ ఇన్స్పెక్టర్ అప్పాసి నాగరాజు పటేల్ ,లైన్మెన్ రాజేందర్, గ్రామస్తులు ముసుకుల నరేందర్ రెడ్డి, గడ్డం సదయ్య, జనగామ కృష్ణ, లక్ష్మణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం

## భట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన..వైరా కాంగ్రెస్ పార్టీ నాయకులు





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 7 (అక్షరంన్యూస్)**
వైరా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట ఎస్సీ వర్గీకరణ ప్రతిపాదనను అసెంబ్లీ ప్రవేశపెట్టిన సందర్భంగా ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మోదుగు మురళి ఆధ్వర్యంలో సీఎం ఎనుముల రేవంత్ కి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కి స్థానిక శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కి మరియు జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేసిన వైరా మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ మాదిగలు... ఖమ్మం జిల్లా వైరా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మాదిగలు మాదిగ ఉప కులాల 40 ఏళ్ల సుదీర్ఘ పోరాటానికి తెరతిసిన కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ ఈ సందర్భంగా వైరా మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మోదుగు మురళి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కి మరియు స్థానిక శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కి, జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు కి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కి కృతజ్ఞతలు తెలిపే వారికి పాలాభిషేకం చేసిన ఎస్సీ మాదిగలు, మాదిగ ఉప కులాలు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్ వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 40 ఏళ్ల సుదీర్ఘ పోరాటానికి మాదిగ మాదిగ ఉపకులాల ఎస్సీ వర్గీకరణ దేశంలో ఏ రాష్ట్రం అమలుపరచని విధంగా ఈరోజు తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టి మా దగ్గర మాదిగ ఉప కులాల చిరకాల కలను సహకారం చేసినందుకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కి, జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు కి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి అదేవిధంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుకుంటూ ఈ రాష్ట్రంలో గత పదేళ్లు పరిపాలించిన టిఆర్ఎస్ మాదిగల పూర్తిగా నిర్లక్ష్యం చేసే కాలయాపన చేసి మాదిగలను మాదిగ ఉప కులాలను చిన్న చూపు చూసింది కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సుప్రీంకోర్టు మాదిగలకు అనుకూలంగా ఇచ్చిన తీర్పును వెంటనే అసెంబ్లీలో ప్రవేశపెడతాయని స్వాగతించి ఈనాడు ఆరు నెలల వ్యవధిలోనే అసెంబ్లీలో ప్రవేశపెట్టి మాదిగల అభ్యున్నతి కోసం కృషి చేసింది కాంగ్రెస్ పార్టీ అని ముందు ముందు కూడా మాదిగలను మాదిగ ఉప కులాలను వారి ఆర్థిక రాజకీయ విద్య ఉద్యోగం లాంటి ప్రతి విషయానికి సహకరిస్తుందని ఇది కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని ఈ సందర్భంగా కొనియా డారు...మాజీ ఎంపీటీసీ తడికమళ్ళ నాగేశ్వరరావు, పమ్మి వెంకయ్య, తెళ్ళూరి వీరయ్య, మెరుగు రత్నరాజు, వేల్పుల రత్న భరత్, నారపోగు రవి, దాసరి నాగరాజు, తాటి పుల్లయ్య వేల్పుల మురళి, మోదుగు వెంకటి, మోదుగు శ్రీహరి, ఇనప నూరి రమేష్, మీరా, పమ్మి విజయ్ రాజు, ప్రేమ్ రాజు, పమ్మి గోపాల్ రావు, రామారావు, అనిల్, ప్రవీణ్, కళ్యాణ్, బలరాం, యాకోబు, కాకాటి ఏసు, పమ్మి ప్రసాద్ (సైదులు), భూపతి రావు, తదితరులు పాల్గొన్నారు...

## పూర్తిస్థాయిలో యంత్రాలను వినియోగించి భద్రతతో లక్ష్యాలను అధిగమించాలి

### -ఆర్.జి-3 జి.యం.



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఫిబ్రవరి 07 అక్షరం న్యూస్**
యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి భద్రత తో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించుకోవాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. శుక్రవారం ఓసిపి-2 ఉపరితల గని నందు ట్రాక్టర్ ఇండియా లిమిటెడ్ కంపెనీ కి చెందిన 40 టన్నుల సామర్థ్యం గల సుమారు 1 కోటి 73 లక్షల విలువ చేసే నూతన క్రేన్ యంత్రాన్ని రామగుండం -3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త యంత్రాలను కొనుగోలు చేయుట కొరకు అనుమతులను మంజూరు చేసిన సంస్థ సంబంధిత అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. సంబంధిత ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ యంత్రాలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకొని భద్రత తో కూడిన ఉత్పత్తిని అందరము కలసికట్టుగా పనిచేసి సాధించుకోవాలని, యంత్రము లో ఏవైతే రక్షణ పరికరాలు అమర్చి ఉన్నాయో వాటిని అవసరము వచ్చినప్పుడు తూచా తప్పక ఉపయోగించి ప్రమాదాలు జరుగకుండా భద్రత తో పనిచేయాలని యంత్రంలో చిన్న మరమత్తు పని ఉన్నా త్వరగా రిపేరు చేయించుకోవాలని, భద్రత, జాగ్రత్త చర్యలను తూచా తప్పక పాటించాలని అన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తూ సింగరేణి లోనే ఓసిపి-2 ముందు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్రరెడ్డి, రామిళ్ళ మనోహర్, ఏరియా ఇంజినీర్ వై.వి.శేఖర బాబు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ యం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ సి.హెచ్.వెంకటరమణ, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎం.వి.ఎస్.ఎ.చంద్రశేఖర్, మేనేజర్ కె.వి.రామారావు, బేస్ వర్క్ షాప్ ఇంఛార్జ్ ఉపేందర్, పిట్ కార్యదర్శి బి.పోషం, లతో పాటు ఇతర అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## స్వర్గీయ మల్లు అనంత రాములుకి ఘన నివాళులు అర్పించిన..

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని.. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 7 (అక్షరంన్యూస్)**
వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో మాజీ పిసిసి అధ్యక్షులు స్వర్గీయ మల్లు అనంత రాములు వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు స్వర్గీయ మల్లు అనంత రాములు సమాధి వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించిన మల్లు నందిని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్.

# త్యాగానికి ప్రతిరూపం అమ్మ రమాబాయి అంబేద్కర్

## సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల - నగేష్



**జ్యోతి నగర్ఎన్టీపీసీ, ఫిబ్రవరి 7: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
త్యాగానికి ప్రతిరూపం అమ్మ రమాబాయి అంబేద్కర్ అని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమంతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం ప్రమీల - నగేష్ లు అన్నారు. ఈ మేరకు శుక్రవారం రమాబాయి అంబేద్కర్ 127వ జయంతిని పురస్కరించుకొని సమతా సైనిక దళ్ ఆధ్వర్యంలో రమాబాయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి విజయవంతమైన పురుషుడి వెనుక, ఒక స్త్రీ ఉంటుంది. అంబేద్కర్ జీవితంలోనూ ఆయన భార్య రమాబాయి డాక్టర్ అంబేద్కర్ ను బాగా ప్రభావితం చేసిందన్నారు విదేశాలలో ఉన్నత విద్యను పొందే సమయంలో అంబేద్కర్‌కు ఆమె చాలా సహాయపడింది. బాబాసాహెబ్ చదువు కోసం విదేశాలకు వెళ్లినప్పుడు, రమాబాయి అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంది. కానీ ఆయన తన లక్ష్యాల నుండి దృష్టి మరల్చకుండా చూసుకుందన్నారు.

మహారాష్ట్రలోని దభోల్ అనే చిన్న గ్రామంలో జన్మించిన రమాబాయి. ఫిబ్రవరి 7, 1898న ఆమె ఒక నిరుపేద దళిత కుటుంబంలో జన్మించారని. ఆమె 15 సంవత్సరాల వయసులో బాబా సాహెబ్ అంబేద్కర్‌ను వివాహం చేసుకున్నారని తెలిపారు. రమాబాయి లాంటి చాలా విధేయతగల జీవిత భాగస్వామిని పొందిన బాబాసాహెబ్ అదృష్టవంతుడని. అంబేద్కర్ విదేశాల్లో చదువుతున్నప్పుడు తన జీవితంలో చాలా కాలం పాటు ఇంటిని నడిపించే బాధ్యతను రమాబాయి తన భుజస్కందాలపై వేసుకున్నారన్నారు. అంబేద్కర్ విదేశాల నుండి తిరిగి వచ్చిన తర్వాత కూడా సమాజంలో మార్పు తేవాలన్న ఏ చర్యను వ్యతిరేకించలేదని, అతను సామాజిక సేవలో రోజుకు అరగంట కూడా రమాబాయికి కేటాయించలేకపోయారని తెలిపారు .అయినా ఏనాడూ ఆమె అంబేద్కర్ లక్ష్యాలకు అడ్డురాలేదు. అందుకే గొప్ప త్యాగమూర్తి రమాబాయి అంబేద్కర్. భారత రాజ్యాంగాన్ని రూపొందించే కమిటీకి నాయకత్వం వహించిన భారతీయ న్యాయవాది, ఆర్థికవేత్త, సామాజిక సంస్కర్త, రాజకీయ నాయకుడుగా ఆయనను రూపొందించడంలో ఆమె కీలక పాత్ర పోషించింది. సామాజిక న్యాయం, సంస్కరణల కోసం ఆయన చేసిన ప్రయత్నాలకు కూడా ఆమె మద్దతు ఇచ్చింది. అందుకే అంబేద్కర్ తన “థాట్స్ ఆన్ పాకిస్తాన్” పుస్తకాన్ని తన ప్రియమైన భార్యకు అంకితం చేశారని తెలిపారు. రమాబాయి తన భర్త చేపట్టిన పోరా టాన్ని చేపట్టి, ఆయన ప్రారంభించిన గొప్ప పనిని నిర్వహించడానికి అతనితో పాటు ఒక శిలలా నిలబడిందని కొని ఆడారు. బీఆర్.అంబేద్కర్ విజయం వెనుక మాతా రమాబాయి పాత్ర ఎంతో కీలకంగా ఉందన్నారు. అంబేద్కర్ చదువులకు డబ్బులు అవసరం ఉంటే కుమారుని ఆరోగ్యం బాగాలేని సమయంలోనూ అంబేద్కర్ చదువుకు డబ్బులు పంపించి చదువులు కొనసాగించేలా చొరవచూపిన గొప్ప త్యాగశీలి అన్నారు.

బాబాసాహెబ్ చేపట్టిన ఉద్యమంలో ఎక్కడ ఆటంకాలు కలుగకుండా సహకరించిన గొప్ప మహిళ అని అన్నారు. వారి త్యాగాల ఫలితమే మనమంతా ఈ రోజుల్లో గొప్పగా జీవిస్తున్నామని, వారి ఆశయాల సాధనకు మనమంతా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ పెద్దపల్లి జిల్లా నాయకులు కుమ్మరి యువరాజు, జుమ్మడి అశోక్, దూట రాజు, దుర్గం వెంకట నరసయ్య, దుర్గం చిన్నక్క తదితరులు పాల్గొన్నారు

# హైటెక్స్ లో ఏర్పాటు చేసిన అగ్రి షోలో పాల్గొన్న ..మంత్రి తుమ్మల

**అన్ని జిల్లా కేంద్రాలలో సీజన్ ఆరంభములో అగ్రి షోల నిర్వహణకు మంత్రి ఆదేశాలు..**





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్/ ఫిబ్రవరి 7 (అక్షరంన్యూస్)**

వ్యవసాయ, ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ విభాగాలను కలిపి రైతులకు సేవలు త్వరితగతిన అందేలా చర్యలు వెదురు మిషన్ లో గిరిజన రైతులకు ప్రయోజనం చేకూరే విధంగా పనిచేయాలని అధికారులకు ఆదేశాలు.రైతాంగాన్ని, వ్యవసాయ పరిశ్రమను, మరియు నూతన సాంకేతికతలను ఒకే వేదికపైకి తెచ్చేవిధంగా ఏర్పాటు చేసిన కిసాన్ అగ్రి షో కార్యక్రమ నిర్వహకులను మంత్రి తుమ్మల అభినందించారు. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రాష్ట్ర రైతుల అభివృద్ధి కోసం అనేక రకాల సబ్సిడీలను, అనేక విధానాలను, మరెన్నో అవకాశాలను అందిస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల తెలియజేశారు. ముఖ్యంగా వ్యవసాయ యాంత్రీకరణ, సన్నధాన్యానికి బోనస్, రుణమాఫీ, రైతు భరోసా, నిరంతర శిక్షణ కార్యక్రమాలు వంటివి నిర్వహిస్తు, దాదాపు 40,000 కోట్ల నిధులను రైతులకు నేరుగా చెల్లించామని వెల్లడించారు. వ్యవసాయ ఉత్పాదకతను పెంచేందుకు, ఆదాయాన్ని పెంపొందించేందుకు వ్యవసాయ రంగంలో నూతన సాంకేతికతలు మరియు వినూత్న ఆవిష్కరణలు ఎంతో అవసరమని మంత్రి అభిప్రాయపడ్డారు. అదేవిధంగా తమ ప్రభుత్వం కూడా వ్యవసాయరంగంలో నూతన సాంకేతికతను పరిచయం చేయాలనే ఆలోచనతో పనిచేస్తుందని, దానికనుగుణంగానే సబ్సిడీలపై నూతన యంత్రాలను అందిస్తున్నామని తెలియజేశారు. అలాగే వ్యవసాయరంగంలో డ్రోన్ల, రోబోల ఉపయోగాలను పెంచడానికి కృషి చేస్తున్నామని, అందుకోసం ఇలాంటి కిసాన్ అగ్రి షో కార్యక్రమం ఎంతగానో ఉపయోగ పడుతుందని భిప్రాయపడ్డారు. రైతులందరూ ఈ కార్యక్రమం ద్వారా కొత్త విషయాలు తెలుసుకొని, వాటిని ఆచరించి అద్భుత ఫలితాలన్నారు. కిసాన్ అగ్రి షోలు కేవలం హైదరాబాద్ కే పరిమితం చేయకుండా, ఉమ్మడి జిల్లా కేంద్రాలలో కూడా నిర్వహించే విధంగా చూడాలన్నారు. అలా చేయడం ద్వారా చాలా మంది రైతులకు ప్రయోజ నకరంగా ఉంటుందని, అందుకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో 3 రోజుల పాటు నిర్వహించిన అగ్రి ఎగ్జిబిషన్ ప్రత్యక్ష ఉదాహరణ అని తెలిపారు. జిల్లా కేంద్రాలలో నిర్వహించేవాటికి రాష్ట్ర ప్రభుత్వము తరపున సంపూర్ణ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని మంత్రి తెలియజేశారు. వ్యవసాయ, ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ విభాగాలను కలిపి రైతులకు సేవలు త్వరితగతిన అందేలా చర్యలను తీసుకోవాలని, వెదురు మిషన్లో గిరిజన రైతులకు ప్రయోజనం చేకూరే విధంగా పనిచేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సెక్రటరీ రఘునందన్ రావు , వ్యవసాయశాఖ డైరెక్టర్ గోపి , కిసాన్ అగ్రి షో నిర్వాహకులు, అధికారులు, వివిధ జిల్లాల నుండి వచ్చిన అధికారులు పాల్గొన్నారు.



## మండల అధికారులు స్ట్రాంగ్ రూములను పరిశీలన.. క్రీస్తుజ్యోతి కళాశాలలో స్ట్రాంగ్ రూములు ఏర్పాటు...

**ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సర్వం సిద్ధం..**
**తల్లాడ ఎంపీడీవో చంద్రమౌళి..**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 7 (అక్షరంన్యూస్)**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు తల్లాడ ఎంపీడీవో చంద్ర మౌళి తెలిపారు. శుక్రవారం ఆయనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఎన్నికల ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. తల్లాడ మండలంలోని క్రీస్తుజ్యోతి కళాశాలలో స్ట్రాంగ్ రూములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తల్లాడ, ఏన్కూరు, కల్లూరు మండలాల కౌంటింగ్ ప్రక్రియ కూడా ఈ కళాశాలలోనే ఉంటాయని వివరించారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా మండలంలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక సదుపాయాలు, ఓటింగ్ కు కావలసిన ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధికారులు స్ట్రాంగ్ రూములను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంట సూపర్ డెంట్ వాణిశ్రీ, మధుకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## విద్యార్థినుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో కృషి చేయాలి

**....స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ**
**ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను బాలికలు సద్వినియోగం చేసుకోవాలి**
**...కామన్ మెన్యూ డైట్ ను కట్టుదిట్టంగా అమలు చేయాల**
**....రామగుండం ఎస్సి బాలికల గురుకులంలో నైట్ హాల్ట్ నిర్వహించిన అదనపు కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి ఫిబ్రవరి 07 అక్షరం న్యూస్!**

విద్యార్థినుల అభ్యున్నతికి చిత్తశుద్ధితో కృషి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ అన్నారు. శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ రామగుండం ఎస్సి బాలికల గురుకులంలో నైట్ హాల్ట్ నిర్వహించారు. ఎస్సీ బాలికల గురుకులంలో డార్మెంటరీ, క్లాస్ రూమ్, పారిశుధ్య నిర్వహణ, భోజన హాల్, వంట గది, వంట సామాగ్రి భద్ర పర్చే ప్రదేశాలను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. పిల్లలతో మాట్లాడి హాస్టల్లో అందిస్తున్న భోజనం నాణ్యత, పారిశుధ్య నిర్వహణ , విద్య బోధన వంటి వివరాలను ఆరా తీశారు.ఈ సందర్భంగా లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ,లి జిల్లా లోని గురుకులాలు , రెసిడెన్షియల్ పాఠశాలలు, కస్తూరిబా గాంధీ విద్యాలయాల నిర్వహణను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు పర్యవేక్షించాలని ప్రభుత్వం ఆదేశించిందని, ఆ ఆదేశాల మేరకు బాలికల రెసిడెన్షియల్ స్కూల్లో నైట్ హాల్ట్ కార్యక్రమాన్ని పెద్దపల్లిలో చేపట్టడం జరిగిందని అన్నారు. రామగుండం ఎస్సి బాలికల గురుకులంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. బాలికలకు ప్రభుత్వం నిర్దేశించిన కామన్ మెన్యూ ను తప్పనిసరిగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. రాబోయే 10వ తరగతి, ఇంటర్ పరీక్షల దృష్ట్యా స్టడీ అవర్స్ నిర్వహించాలని అన్నారు. పిల్లలు కూడా హస్టల్ లో ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ బాగా చదువుకోవాలని అదుపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# ఫిబ్రవరి 10 నాడు జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి అన్న ప్రసన్న కుమారి**

**పెద్దపల్లి టౌన్ ఫిబ్రవరి 07 అక్షరం న్యూస్**

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమమును ఫిబ్రవరి 10 వ తేదిన అన్ని అంగన్ వాడి కేంద్రాలలో పాఠశాలలో మరియు కళాశాలలో నిర్వహిస్తున్న సందర్భంగా పత్రికా విలేకరుల సమావేశంను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. జి. అన్నా ప్రసన్న కుమారి నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం భారతదేశంలో రక్తహీనత 67.1% మంది పిల్లలకు ఉన్నదని నులిపురుగులు మరియు కొంకి పురుగులు పిల్లలకు సోకడం వల్ల రక్తహీనత మరియు పోషకాహార లోపం ఏర్పడుతుందని అందుకే పిల్లలలో రక్తహీనత నివారించడానికి జాతీయ అనీమియా ముక్త్ భారత్ లో భాగంగా జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమము నిర్వహించుచున్నాము అని అన్నారు నులిపురుగుల సంక్రమణ పిల్లలు మట్టిలో ఆడుకున్నప్పుడు మట్టిలో ఉండే నులిపురుగుల గుడ్లు వారి చేతి గోర్లలో మట్టి ద్వారా చేరి చేతులు పరిశుభ్రం చేసుకోకుండా ఆహారం తీసుకున్నప్పుడు ఇవి వారికి సంక్రమించునని నులి పురుగుల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు నులిపురుగులు సోకడం రక్తహీనతకు ఒక కారణం అని ఈ రక్తహీనత వల్ల పిల్లలలో అలసట నీరసం, ఏకాగ్రత లేకపోవడం గ్రహణ శక్తి లేకపోవడం జరుగుతుంది అన్నారు అందుకే పిల్లలందరికీ ఒకే రోజు సురక్షితమైన ఆల్బెండజోల్ గోలి నమిలి మింగించాలి అని తెలిపారు ఇలా ఒకేసారి మింగించడం వల్ల అందరిలో ఉన్న నులిపురుగులు మరియు వాటి గుడ్లు నాశనము చెంది విసర్జించబడతాయని వాటి వ్యాప్తి తగ్గుతుంది అన్నారు నులిపురుగుల నివారణ చర్యలు ఆహారం భుజించే ముందు, మలవిసర్జన తర్వాత చేతులు పరిశుభ్రం చేసుకోవడం మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం బహిరంగ మలవిసర్జన చేయకపోవడం తప్పనిసరి అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రాలలో, ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల యందు 1 నుండి 19 సంవత్సరాల వయసు గల బాల బాలికలకు ఆల్బెండజోల్ గోలి మింగించడం జరుగుతుందని జిల్లాలోని మొత్తం అంగన్ వాడి కేంద్రాలు 706 మొత్తం ప్రభుత్వ పాఠశాలల సంఖ్య534 మొత్తం ప్రైవేట్ పాఠశాలల సంఖ్య 161 మొత్తం ప్రభుత్వ జూనియర్ కళాశాలలు 40 మొత్తం ప్రైవేట్ జూనియర్ కళాశాలలుం13 అన్ని కలిపి 1454 కేంద్రాలలో ఈ కార్యక్రమము నిర్వహించడం జరుగుతుందని అన్నారు జిల్లాలోని మొత్తం ఆశా కార్యకర్తలు 495 జిల్లాలోని మొత్తం అంగన్వాడి టీచర్లు 681 నోడల్ టీచర్లు 748 1 నుండి 2 సంవత్సరాల వయస్సు గల వారికి “సగం” గోలి చూర్ణం చేసి నీటితో కలిపి ఇవ్వబడుతుందని 2 నుండి 3 సంవత్సరాల వయస్సు గల వారికి ఒక గోలి చూర్ణం చేసి నీటితో కలిపి ఇవ్వబడుతుందని 3 నుండి 19 సంవత్సరాల వయస్సు గల వారికి ఒక గోలి ఆల్బెండజోల్ గోలి, 400 ఎం.జి ఇవ్వబడుతుంది ఈ గోలి నమలమని మింగించడం



జరుగుతుందని ఈ గోలి సురక్షితమైనది ఎలాంటి సమస్యలు తలెత్తవు అని తెలిపారు ఒకవేళ పిల్లలు తీవ్రమైన జ్వరము అనారోగ్యంతో ఉన్నట్లయితే ఈ గోలి ఇవ్వకూడదు తిరిగి కోలుకున్న తర్వాత మాప్ అప్ డే అనగా తిరిగి గోలి వేయు దినము, 17/02/2025 రోజున నిర్వహించబడునని కావున ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు బాధ్యత తీసుకొని పిల్లలందరిని వారి వారి అంగన్ వాడి కేంద్రాలకు పాఠశాలలకు మరియు కళాశాలలకు ఈ నెల 10వ తేదిన పంపించి ఒకేసారి ఆల్బెండజోల్ గోలీలను మింగించుటకు సహకరించి రక్తహీనత సమస్యలేని జిల్లాను సాధించడంలో సహకరించండి అని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.అన్న ప్రసన్నకుమారి తెలిపారు.

## నేడు తల్లాడ లో విద్యుత్ సరఫరా అంతరాయం...

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి తల్లాడ/7 (అక్షరంన్యూస్)**



శనివారం తల్లాడ విద్యుత్ సబ్స్టేషన్ లో మరమ్మతుల దృష్ట్యా ఉదయం సమయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని తల్లాడ విద్యుత్ శాఖ మండల అధికారి రాయల ప్రసాద్ తెలిపారు. కావున: సబ్స్టేషన్ పరిధిలో గల అన్ని గ్రామాలకు మరియు పరిశృమలకు అంతరాయం కలుగుతుందని వినియోగదారులు, రైతులు, ప్రజల సహకరించాలని ఏఈ రాయల ప్రసాద్ కోరారు.

## పిఆర్టియు వైరా మండల శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ తొలి మాజీ వైస్ చైర్మన్ - ముళ్ళపాటి సీతారాములు కి సన్మానం..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ వైరా 7 (అక్షరంన్యూస్)**

వైరా మున్సిపాలిటీకి ఐదు సంవత్సరాలు తొలి వైస్ చైర్మన్ గా పనిచేసి పదవి విరమణ చేసిన ముళ్ళపాటి సీతారాములు ని వారి స్వగృహంలో పిఆర్టియు వైరా మండలశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా సన్మాన గ్రహీత ముళ్ళపాటి సీతారాముల మాట్లాడుతూ రాష్ట్రంలో అతిపెద్ద ఉపాధ్యాయ సంఘంగా ఉపాధ్యాయుల సంక్షేమ కోసం నిరంతరం పనిచేసే సంఘం పిఆర్టియు అని కొనియాడారు. అదేవిధంగా పిఆర్టియు సంఘం ప్రజా ప్రతినిధులతో, అధికారులతో, సమాజంతో మంచి సంబంధాలు మెయింటైన్ చేస్తూ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో పిఆర్టియు సీనియర్ బాధ్యులు గరికపాడు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు డి సత్యనారాయణ ( డిఎస్ ఎన్ ), పిఆర్టియు జిల్లా కార్యదర్శులు యన్.జాన్, కారుమంచి దయాకర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు పాటి.రామచంద్రయ్య, మండల అధ్యక్షులు వెలిశెట్టి నరసింహారావు ప్రధాన కార్యదర్శి వేమిరెడ్డి గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ప్రమాద బాధితులకు మంత్రి పొంగులేటి పరామర్శ..





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 7( అక్షరంన్యూస్)**

బోనకల్ : ఇటీవల బోనకల్ మండల పరిధిలో జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో మృతిచెందిన ఓ మహిళ కుటుంబాన్ని, గాయపడిన పలువురు మహిళలను తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం పరామర్శించారు. మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అదేవిధంగా బోనకల్ లోని ఎస్ ఆర్ గార్డెన్స్ లో జరిగిన గూడూరు వెంకటేశ్వరరావు కుమార్తె వివాహ వేడుకకు హాజరయ్యారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# అమెరికా దుర్మార్గపు చర్యలను ఖండించాలి..

**ప్రపంచ ఆధిపత్యం పట్టు సడలకుండాకు ప్రయత్నం..**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి /వైరా 7 (అక్షరంన్యూస్)**

భారత యువతకు సంకెళ్లు వేసి బంధించి అమృతసర్ కు పంపిన సంఘటన పైనరేంద్ర మోడీ మౌనం అమెరికా సామ్రాజ్యవాదం కి పూర్తి లొంగుబాటువాణిజ్య యుద్ధం తో చైనా, మెక్సికో, కెనడా తోపాటు మిగితా ప్రపంచ దేశాలు ముఖ్యంగా భారత్ కూడా నష్టం అందులో భాగంగానే కేంద్ర బడ్జెట్ లో మధ్య తరగతి ఉద్యోగుల ఆదాయం పన్ను రాయితీలుఅమెరికా పెట్టుబడిదారులు విదేశాల్లో నుంచి పరిశ్రమలు అమెరికా కి తరలించి తయారీ రంగంలో ఉపాధి కోసం ట్రంప్ ఒత్తిడిఅమెరికా లో 70 % సర్వీస్ రంగంకేవలం 10 % తయారీ రంగం కలవరపెడుతున్న దిగుమతులు - ఎగుమతులు ఇన్ బ్యాలెన్స్6000 మిలియన్ డాలర్ల లోటుఆదివాసీలను, మూలవాసులను నాశనం చేసి, వలసలను ప్రోత్సాహించి, యుద్ధాలను ఉపయోగించి అగ్రరాజ్యం గా అవతరించి నేడు స్వదేశం లో వస్తున్న యువత అసంతృప్తి తో ప్రజా తిరుగుబాటు గా అవుతుంది అనే భయం తో అమెరికా ఫస్ట్ నినాదం ఎత్తుకొని పనామా కాలువ మాది, గాజా స్వాధీనం, మెక్సికో, కెనడా మావి అంటు ప్రపంచాన్ని బెదిరింపు చేస్తున్న ట్రంప్ విధానాన్ని భారత్ సంపూర్ణంగా వ్యతిరేకించాలని రైతు సంఘం బొంతు రాంబాబు అన్నారు.

# సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

**జిల్లా యూత్ ఇంచార్జ్: అనిల్ నాయక్**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 7/అక్షరం న్యూస్:గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలని లంబాడి ఐక్య వేదిక కామారెడ్డి జిల్లా యూ త్ ఇంచార్జి అనిల్ నాయక్ డిమాండ్ చేశా రుఈ మేరకు శుక్రవారంఆయన ఒక ప్రకట న విడుదల చేశారుఈ సందర్భంగా మాట్లా డుతూరాష్ట్ర ప్రభుత్వం బంజారాలను గు ర్తించి సేవలాల్ మహరాజ్ జయంతిని అధి కారికంగా నిర్వహించడం అభినందనీయ మని సేవాలాల్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలని ఈ సందర్భంగా ఆయన డి మాండ్ చేశారు

## విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని సక్రమంగా అందించాలి



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 7/అక్షరం న్యూస్: మండలంలోని అన్ని ప్రభు త్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని వి ద్యార్థులకు మెనూ ప్రకారం సక్రమంగా అం దించాలని తాసిల్దార్ అల్లం మహేందర్ కు మార్ మండల విద్యాధికారి ఏ వెంకటేశం సూచించారు శుక్రవారం ఎంపీడీవో కార్యా లయంలో ప్రాథమిక ప్రాథమికోన్నత మోడ ల్ స్కూల్ కేజీబీవీ రెసిడెన్షియల్ పాఠశాల ల ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావే శాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూవిద్యార్థులకుమెనూ ప్రకా రం భోజనాన్నిఅందించాలని ఏజెన్సీ నిర్వా హకులు తాజా కూరగాయలు నాణ్యమైన సరుకులు వినియోగించి పరిశుభ్రత పాటిం చాలని సూచించారు విద్యార్థులు అస్వస్థ తకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఫుడ్ సే ఫ్టీ కమిటీదేనని స్పష్టంచేశారుఈ కార్యక్ర మంలో ఎంపీడీవో లక్ష్మి తదితరులు పాల్గొ న్నారు

## చిరుత పులి సంచరిస్తుందని..ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...



తల్లాడ ఎఫ్ఆర్ఓ జీ. ఉమా

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి తల్లాడ 7 (అక్షరంన్యూస్)

పెనుమల్లి మండలంలోని పులిగుండాల అడవి ప్రాంతంలో చిరుత పులి సంచరిస్తుందని ప్రజల అప్రమత్తంగా ఉండాలని తల్లాడ ఫారెస్ట్ రేంజర్ అధికారిని జి.ఉమా సూచించారు. శుక్రవారం ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం పులిగుండాల అడవి ప్రాంతంలో చిరుత పులి సంచరిస్తున్నట్లుగా నిర్ధారించామని తల్లాడ సర్కిల్ ఫారెస్ట్ రేంజ్ అధికారి జి. ఉమా తెలిపారు. పెనుబల్లి తాసిల్దార్ గంట ప్రదీప్, ఎంపీడీవో అన్నపూర్ణమ్మ, ఎస్సై వెంకటేష్ తో కలిసి సురుత సంచరించిన ప్రదేశాన్ని పరిశీలించారు. ఆ ప్రాంతంలో సంచరించే ప్రజలు, అప్పుడు మొత్తంగా ఉండాలని ఎఫ్ ఆర్ ఓ హెచ్చరించారు. చిరుతను గమనిస్తే వెంటనే ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వాలని వారు సూచించారు.

## వడ్డేపల్లి సుభాష్ రెడ్డి పై సస్పెన్షన్ వేటు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 7/అక్షరం న్యూస్: పార్టీ వ్యతిరేక కార్యకలాపా లకు పాల్పడినందుకు ఎల్లారెడ్డి కాంగ్రెస్ పా ర్టీ నాయకుడు వడ్డేపల్లి సుభాష్ రెడ్డి పై స స్పెన్షన్ వేటుపడిందిగతకొద్ది కాలంగా కాం గ్రెస్ పార్టీలో ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మె ల్యే మదన్మోహన్ సుభాష్ రెడ్డిల మధ్య వర్గ పోరు సాగుతుంది వడ్డేపల్లి సుభాష్ రెడ్డి పై పార్టీ అధిష్టానానికి ఫిర్యాదులు అందాయి దాంతో నవంబర్ 1న సంజాయిషీ ఇవ్వా లని టీపిసిసి క్రమశిక్షణ కమిటీ ఆయనకు షోకాజ్ నోటీస్ జారీ చేసింది అదే నెల 9న ఆయన వివరణ ఇచ్చినప్పటికీ వివరణ పై సంతృప్తి చెందని పార్టీ హై కమాండ్ క్రమశి క్షణ సంఘం అధ్యక్షుడు చిన్నారెడ్డిపార్టీ వ్య తిరేకకార్యకలాపాలకు పాల్పడుతున్నారని పార్టీ నుండి సస్పెన్షన్ చేస్తూశు క్రవారం ఉత్త ర్వులు జారీ చేశారు ఈ ఉత్తర్వులు తక్షణ మే అమలులోకి వస్తాయని పేర్కొన్నారు.

# ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో మంత్రి పొంగులేటి పర్యటన..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 7 (అక్షరంన్యూస్)

ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో శుక్రవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా శ్రీ నగర్ కాలనీ లో పోలూరి నాగేశ్వరరావు నూతన గృహప్రవేశానికి హాజరై అభి నందనలు తెలిపారు. అదేవిధంగా ఖమ్మం నగరంలోని బురహాన్ పురం, ఖమ్మం లేక్ వ్యూ క్లబ్ , శ్రీ లక్ష్మీ గార్డెన్స్ తో పాటు ఖమ్మం రూరల్ మండలం పెద్ద తండా లోని చల్లపల్లి గార్డెన్స్ లో జరిగిన వివాహ వేడుకలకు హాజరయ్యారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పి ంచారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## కాంగ్రెస్ మాట తప్పదు... మడమ తిప్పదు : పరికపల్లి శ్రీనివాస్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి/ వైరా 7 (అక్షరంన్యూస్)

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన నిటారుగా నిలబడుతుందని హస్తం పేదల నేస్తం అని మాట తప్పడం మడమ తిప్పడం కాంగ్రెస్ పార్టీలో లేదని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నేత పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన కొనిజర్ల మండల కేంద్రంలో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు పేదలకు ప్రయోజనకరంగా ఉంటున్నాయని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకంతో నిరుపేదలు కార్పొరేట్ స్థాయిలో ఉచిత వైద్యం చేసుకునే అవకాశం ఉందన్నారు. నిరుపేదలకు నిలువ నీడ ఏర్పాటు చేసేందుకు ఇందిరమ్మ పథకం ఎంతో ఉపయోగపడుతుం దన్నారు. రైతన్నలు రుణమాఫీ పథకంతో రుణ విముక్తి పొందారని తెలిపారు. రైతు భరోసా పథకంతో రైతన్నలకు సకాలంలో పెట్టుబడి సాయం అందడంతో పాటు అప్పుల పాలు కాకుండా ఉందన్నారు.

## జాతీయఉత్తమసేవ పురస్కారానికి జమీల్ అహ్మద్ ఎంపిక



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 7/అక్షరంన్యూస్:జయజయసాయిట్రస్ట్ ఆధ్వ ర్యంలో గుంటూరు జిల్లా చిలకలూరిపేటలో ఆదివారం నిర్వహించబోయే శ్రీ సాయి సేవ భగవాన్ జాతీయ ఉత్తమసేవ పురస్కారా నికి ఎల్లారెడ్డి పట్టణవాసి తాడ్వాయి మం డలం సంగోజివాడి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు మహమ్మద్ జమీల్ అహ్మద్ ఎంపికయ్యా రు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలైన ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ లో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహి స్తున్న వారిని ప్రోత్సహించే విధంగా ఈ అ వార్డులను అందజేయడం జరుగుతుందని తెలిపారు జాతీయ ఉత్తమసేవ పురస్కారా నికి తనకుఎంపిక చేసినందుకు నిర్వాహకు డు పూసపాటి బాలాజీకి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## గండిమాసానిపేటలోవాలీబాల్ టోర్నమెంట్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 7/అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధి లోని గండి మాసానిపేట హైస్కూల్ గ్రౌండ్ లో ఈనెల9 వ తేదీ ఆదివారం వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకు డు బి నరేందర్ గౌడ్ తెలిపారు యువకుల ను క్రీడల్లో రాణించాలనే ఉద్దేశంతో పోటీ లు నిర్వహిస్తున్నామని ఆసక్తిగలక్రీడాకారు లు తమజట్టు వివరాలను నమోదు చేసుకో వాలని సూచించారు టోర్నమెంట్ లో గెలి చిన జట్టుకు 5000 రన్నర్ కు 2500 బహు మతి అందజేస్తామని తెలిపారు వివరాలకు 960 3032511 నెంబర్ కు సంప్రదించాల ని కోరారు

## వివాహ వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మె ల్యే జాజాల



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఫిబ్రవరి 7/అక్షరంన్యూస్: ఎల్లారెడ్డి డివిజన్ లింగంపే ట మండల కేంద్రంలోని నల్లమడుగు తాం డ గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకు డు ధనావత్ దశరథ్ కుమార్తెవివాహానికి శుక్రవారం మాజీ ఎమ్మెల్యే జాజాల సురేం దర్ బాజిరెడ్డి గోవర్ధన్ హాజరైనూతనవధూ వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలి పారు ఈ కార్యక్రమంలో వీరి వెంట మాజీ జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్ మండలానికి చెం దిన బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉ న్నారు.

# మంచినీటి సమస్యకు పరిష్కారం చూపడంలో బిఆర్ఎస్ పాత్ర కీలకం సీతారాం దూళిపాళ



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 07 / అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అల్కాపురి టౌన్షిప్ లో ప్రజల సౌకర్యార్థం మంచినీటి సదుపాయాన్ని చేరువ చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని ఆ పార్టీ అధ్యక్షులు సీతారాం దూళిపాళ అన్నారు. అల్కాపురి టౌన్షిప్ స్పోర్ట్స్ పార్కులో నిర్మించిన 2.5 ఎంఎల్ డి మంచినీటి రిజర్వాయర్ను ప్రారంభించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏళ్ల తరబడి మంచినీటి సమస్యకు ఎదురుచూసిన అల్కాపురి టౌన్షిప్ ప్రజలకు ఈ రిజర్వాయర్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. గతంలో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఇంటింటికి మంచి నీటిని అందించే కార్యక్రమంలో భాగంగా మిషన్ భగీరథ ఫేస్ 2 లో భాగంగా రూ.587 కోట్లతో పలు మండలాలకు మంచినీరు అందించేందుకు అల్కాపురిలో పునాది వేశారని గుర్తు చేశారు. కానీ దురదృష్టవశాత్తు కొందరు స్థానికులు స్పోర్ట్స్ పార్కులో రిజర్వాయర్ ను అడ్డుకోవడం కోసం హైకోర్టును ఆశ్రయించి నిలిచిపోయేలా చేశారని అన్నారు. దీంతో బిఆర్ఎస్ పార్టీ తరఫున ప్రజలకు మంచినీటిని చేరువ చేసేందుకు తమ వంతుగా చొరవ చూపామన్నారు. ఈ మేరకు స్థానిక అప్పటి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఎంపీ రంజిత్ రెడ్డి సూచన మేరకు మణికొండ మంచినీటి సాధన సమితి పేరిట అల్కాపురిలో ఉన్న స్థానికుల నాయకుల నుంచి 450 సంతకాలను సేకరించి హైకోర్టులో పిటిషన్ వేయడం జరిగిందన్నారు. 10 నెలల తర్వాత మంచినీటి రిజర్వాయర్కు వ్యతిరేకంగా వేసిన పిటీషన్ కొట్టివేయడం జరిగిందని అన్నారు. దీంతో రిజర్వాయర్ పూర్తికావడం ప్రజలకు అందుబాటులో తేవడం సంతోషకర విషయమన్నారు. ఈ మేరకు సహకరించిన అందరికీ ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

## మాతృ వియోగంలో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ను పరామర్శించిన పరకాల మాజీ ఎమ్మెల్యే: చల్లా ధర్మారెడ్డి




వరంగల్ జిల్లా /వర్ధన్నపేట /అక్షరం న్యూస్ :

వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ తల్లి వెంకటమ్మ కొద్దిరోజుల క్రితం మృతిచెందడం జరిగింది.శుక్రవారం రోజున వారి స్వగ్రామమైన జాఫర్ గడ్ మండలం ఉప్పుగల్ గ్రామంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆరూరి రమేష్ ను పరామర్శించి వెంకటమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నిమ్మగడ్డ వేంకటేశ్వర రావు,మాజీ జెడ్పీటీసీ గూడ సుదర్శన్ రెడ్డి,నాయకులు జక్క మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో క్రీడాకారులను ప్రోత్సహిస్తాం సీతారాం దూళిపాళ



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 07 / అక్షరం న్యూస్

మణికొండ మున్సిపాలిటీ పరిధిలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం దూళిపాళ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని మణికొండ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడల ప్రాధాన్యత గురించి అవగాహన కల్పించారు. అందులో భాగంగా క్రికెట్ బ్యాట్లు, బంతులు, వికెట్లు, బ్యాడ్మింటన్ రాకెట్లు, ఫుట్బాలు, వాలీబాల్లు, చెస్ బోర్డు, కాయిన్లు తదితర క్రీడా సామాగ్రిని, దీంతోపాటు ఒక సైకిల్ను బహూకరించారు. ఈ సందర్భంగా సీతారాం దూళిపాళ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ మేరకు తమ వంతు సహకారాన్ని అందిస్తామని అన్నారు. పేద ప్రజలకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు ఉంటుందని వివరించారు. అందులో భాగంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్రీడా సామాగ్రిని అందించి వారిని క్రీడల్లో ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈ మేరకు సహకరించిన పాఠశాల సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ.. విద్యార్థులలో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు క్రీడా సామాగ్రిని అందించడం సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గుట్ట మీద నరేందర్, ముత్తంగి లక్ష్మయ్య, మాల్యాద్రి నాయుడు, అందే లక్ష్మణరావు, ఏర్పుల శ్రీకాంత్, బుద్ధులు బాబు, రాఘవేందర్, యాలాల కిరణ్, ఆరిఫ్, డి. సుమ నళిని, అన్షు, బిందు, రేఖ, మహేందర్, శ్రీనివాస్ చారి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ బై ఎలక్షన్స్ పోటీలో ఉంటాను కార్తీక్ రెడ్డి

- కాంగ్రెస్ పాలనతో విసుకు చెందిన ప్రజలు
- ఉప ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్కు బుద్ధి చెప్పడం ఖాయం
- తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ఆగ్రహం చవిచూడక తప్పదని అన్నారు.
- అతి త్వరలో బై ఎలక్షన్లు కాబోతున్నాయి. కార్తీక్ రెడ్డి
- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పార్టీ మారినందుకే రాజేంద్రనగర్ మెట్రో రైల్ రద్దయిందన్నారు.
- రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 07 / అక్షరం న్యూస్ : ప్రజలు కాంగ్రెస్ పాలనతో విసుగు చెందిపోయారని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పాలనలోనే రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు సాగిందని, కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరుగుతుందని ఆయన ఎద్దేవా చేశారు. శుక్రవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లో మాజీ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్తీక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడిపోయిందని అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందేమీ లేదని గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేసి కాంగ్రెస్ పార్టీ చేసినట్లుగా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా దారి తప్పిందని మండిపడ్డారు. దీంతోపాటు రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధిలో తిరోగమనంలోకి పోయిందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ లు చొరవ చూపి చేపట్టిన అభివృద్ధి నేటికీ కనిపిస్తుందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఒక పార్టీ గుర్తుపై గెలిచి మరో పార్టీలో ఎలా చేరుతారని ప్రశ్నించారు. చేరడానికి గల కారణాలను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యేకు ఉందని చురకలు అంటించారు.

గత బీఆర్ఎస్ పాలనలో చేసిన అభివృద్ధి ఇప్పటికీ కొనసాగుతున్న స్థానిక ఎమ్మెల్యే స్వలాభం కోసం పార్టీ మారారని మండిపడ్డారు. అంతేకాకుండా నగరంలో నేటి సమస్యలు తలెత్తకుండా నాడు సీఎం కేసీఆర్ రూ.3 వేల కోట్లను వాటర్ వర్క్స్ కు కేటాయించారని అన్నారు. గచ్చిబౌలి నుంచి శంషాబాద్ ఎయిర్పోర్ట్ వరకు మెట్రో సాంక్షన్ చేశారని ఆ సమయంలో ఎమ్మెల్యే పోలీస్ అకాడమీ గ్రౌండ్లో సభ పెట్టి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ధన్యవాదాలు చెప్పారని గుర్తు చేశారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే పార్టీ మారిన నాటి నుంచి స్థానికంగా అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. హెచ్ఎండబ్ల్యూఎస్ పార్క్ నార్సింగి, మణికొండ, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లకు ప్రత్యేక నిధులు తేవడం జరిగిందన్నారు. దీంతోపాటు ప్రకాష్ గౌడ్ పార్టీ మారడం వల్లనే మెట్రో రైల్ రద్దయిందని ఆరోపించారు. రాష్ట్రంలో త్వరలోనే ఉప ఎన్నికలు రాబోతున్నాయనిచ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు.

పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేల స్థానాలకు బై ఎలక్షన్లు రాబోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. అన్ని స్థానాల్లో డిపాజిట్లు కూడా రాకుండా ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ఇందులో భాగంగా రాజేంద్రనగర్ బై ఎలక్షన్స్ పోటీలో ఉంటానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం దూళిపాళ, విష్ణువర్ధన్ రెడ్డి, బీజేఎంసీ బీ ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాముడు యాదవ్, రవికుమార్,శాంతి నాయక్ చంద్రావు, సాయి కుమార్ రెడ్డి,శ్రీనివాస్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన బజారు హమాలీల పోరాటం..!

**సిఐటియు పోరాటంతో 25 శాతం పెరిగిన కూలి రేట్లు..**

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఫిబ్రవరి 7/ అక్షరం న్యూస్ : కార్మిక జెండా అండతో మరోసారి కార్మికులు విజయం సాధించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా తమ కూలి రేట్లు పెంచాలని సిఐటియు ఆధ్వర్యంలో రెండు రోజులపాటు సమ్మె బాట పట్టిన బజారు హమాలీలు విజయం సాధించి ప్రస్తుత కూలి పై 25 శాతం రేట్లను సాధించుకున్నారు. భద్రాచలం పట్టణంలోని బజారు హమాలీలు రెండు రోజుల పాటు సమ్మె బాటపట్టగా శుక్రవారం సిఐటియు నాయకత్వంలో వర్తక సంఘం చర్చలు జరిపి ప్రస్తుత రేట్లపై 25 శాతం పెంచుతూ నిర్ణయం తీసుకుంది ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కన్వీనర్ ఎం బి నర్సారెడ్డి మాట్లాడుతూ కార్మికుల కష్టాలను అర్థం చేసుకున్న వర్తక సంఘం వ్యాపారులు సానుకూల వాతావరణంలో చర్చలు జరిపి కూలి రేట్లు పెంచడం అభినందనీయమని అన్నారు. గతంలో చేసుకున్న అగ్రిమెంటు గడువు పూర్తి కావడంతో చాంబర్ ఆఫ్ కామర్స్ కి నోటీస్ ఇచ్చి రేట్ల కోసం కార్మికుల సమ్మె బాట పట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్పష్టం చేశారు. రోజురోజుకీ పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరల అనుగుణంగా కూలీ రేట్లు లేకపోవడంతో కార్మికులు పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని కూలితో పూట గడవని కార్మికులు అనారోగ్య బారిన పడితే ఆదుకునే వారే ఉండటం లేదని అన్నారు. బజారు హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని అనేక దఫాలుగా పోరాటాలు నిర్వహించిన ప్రభుత్వాలు స్పందించడం లేదని విమర్శించారు. వెంటనే కార్మిక శాఖ అధికారులు స్పందించి బజారు హమాలీలకు ఇన్సూరెన్స్ సౌకర్యంతో పాటు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి కార్మికులను ఆదుకోవాలని కోరారు. హమాలీ కార్మికుల పట్ల వర్తక సంఘం వ్యాపారులు కూడా సానుకూలంగా ఉండాలని కార్మికుల బాధలు కష్టాలను అర్థం చేసుకోవాలని కోరారు ఈ చర్చలలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు కొలగని బ్రహ్మచారి సిఐటియు నాయకులు బందారు శరత్ బాబు నేకరికంటి నాగరాజు సాగ్రూప్ కామర్స్ బాధ్యులు సోమశేఖర్ దేవి ప్రసాద్, కంభంపాటి సురేష్ బచ్చు శ్రీనివాస్ చారు గుండ్ల శ్రీనివాస్ రేపు ఆకుల శ్రీను కార్మికులు అంబటి అర్జున్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# గ్యాస్ ఫిల్లింగ్ లేక అవస్థలు పడుతున్నా సి ఎన్ జి ఆటో డ్రైవర్లు




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఫిబ్రవరి 7/ అక్షరం న్యూస్ : భద్రాచలం చుట్టుపక్కల ప్రాంతాలలో గ్యాస్ తో నడిచే ఆటోలు నడుపుకునే ఆటో డ్రైవర్లు గ్యాస్ ఫిల్లింగ్ లేక నానా అవస్థలుపడుతున్నారు.చుట్టుపక్కల మరో స్టేషను ఏర్పాటు చేయాలని తమ కుటుంబం మొత్తం ఆటో నడిస్తేనే గడుస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అప్పుచేసి ఆటోలు కొని కిరాయిలు లేక నానా ఇబ్బందులు పడుతున్నట్లు గ్యాస్ ఫిల్లింగ్ లేక రెండు నుంచి మూడు గంటలసేపు ఫీలింగ్ స్టేషన్ల వద్ద ఆటోలు క్యూలో పెట్టుకుని ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని భద్రాచలం చుట్టుపక్కల ప్రాంతాల్లో ఫిలిం గ్ స్టేషన్ ఏర్పాటు చేయాలంటూ వేడుకుంటు న్నారు. సంబంధిత అధికారులు స్పందించి తమ సమస్య పరిష్కారం చేయాలని కోరుతున్నారు.

# మైనర్ బాలికపై గ్యాంగ్ రేప్ పోక్సో చట్టం కింద కేసు నమోదు

రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్ /ఫిబ్రవరి 07 / అక్షరం న్యూస్ :

ఓ మైనర్ బాలికను గ్యాంగ్ రేప్ కు పాల్పడిన ఘటనలో నార్సింగి పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు రంగారెడ్డి జిల్లా నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో హైదర్ షా కోర్టులో గ్యాంగ్ రేప్ జరిగింది. అనంతరం ఆ యువకులు బాలికను బెదిరించి అక్కడి నుంచి పరారయ్యారు. దీంతో బాలికకు ఆమె కుటుంబ సభ్యులు ధైర్యం చెప్పి నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేయించారు. ఈ మేర కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు నిందితులను అరెస్టు చేసినట్లు తెలుస్తోంది.

# మహాలింగేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే విజయ రమణారావు



ఓదెల/ పెద్దపల్లి ఫిబ్రవరి 07(అక్షరం న్యూస్)

ఓదెల మండలం, పోత్కాపల్లి గ్రామంలో శ్రీ భవాని సమేత మహాలింగేశ్వర స్వామి మరియు రాధా, రుక్మిణి సమేత రాజవేణుగోపాల స్వామి దేవాలయం యొక్క మొదటి వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు .ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే విజయ రమణారావును ఆలయ కమిటీ సభ్యులు,అర్చకులు ఘనంగా శాలువులతో సన్మానించారు సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు అంబాల కొమురయ్య మరియు నాయకులు డాక్టర్ రాజన్న రెడ్డి రజనీకాంత్ రాహుల్ మరియు కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# శ్రీ లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామివారి నూతన ఆలయ ప్రతిష్టాకు రాష్ట్ర నీటిపారుదల శాఖ అభివృద్ధి సంస్థ చైర్మేన్ ముువ్వా ని ఆహ్వానించిన ఆలయ సేవా కమిటి..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 7 (అక్షరంన్యూస్) సత్తుపల్లి పట్టణంలోని ద్వారకాపురి కాలనీ, 7వ లైను లో 9-3-2025 ఆదివారం జరగబోయే శ్రీ లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామివారి నూతన ఆలయ, శిఖర,శిలా విగ్రహ ఉత్సవ విగ్రహ దారు ధ్వజ స్తంభ మహా ప్రతిష్టాకు రావాలి అని తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ మువ్వా విజయ బాబుని ఆహ్వాన పత్రిక ఇచ్చి ఆహ్వానించిన ఆలయ సేవా కమిటీ సభ్యులు తదితరులున్నారు.

# ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల బాలికల హాస్టల్ ను సందర్శించిన జిల్లా వైద్యాధికారి శ్రీమతి డాక్టర్ .కళావతిబాయ్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి వైరా/ 7 (అక్షరంన్యూస్)

వైరా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర%శీ% పరిధిలోని ముసలిమడుగు గ్రామంలో గల తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల బాలికల హాస్టల్ లో జిల్లా వైద్యాధికారి శ్రీమతి డాక్టర్ .కళావతిబాయ్ , జిల్లా ఇమ్యూనైజషన్ అధికారి డాక్టర్ చందునాయక్ , ఎన్ హెచ్ యం జిల్లా ప్రోగ్రాం అధికారి శ్రీమతి దుర్గ సందర్శించారు. సికల్ సెల్ అనిమియా కార్యక్రమం లో భాగంగా డాక్టర్. కళావతిబాయ్ విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించి, వారికీ అనిమియా పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా విద్యార్థునులకు రక్తానమునాలు సేకరించారు. ఈ కార్యక్రమం లో ఆర్ బి ఎస్ కే వైద్యాధికారులు డా"శిరీష డా" శ్రీనివాస్ , పి హెచ్ సి వైరా సిబ్బంది మరియు సిహెచ్సి వైరా ఎల్ టి లు శ్రీ కరణసింగ్ , శ్రీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో హెల్ప్ ఏజ్ ఇండియా వారి అవగాహన



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఫిబ్రవరి 7/ అక్షరం న్యూస్ : జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల భద్రాచలం నందు ఈరోజు హెల్ప్ ఏజ్ ఇండియా వారు సీనియర్ సిటిజన్స్ ను ఏ విధంగా గౌరవించాలి అనే విషయంపై ప్రధానోపాధ్యాయులు తోటమల్ల రమా ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు కొల్లు నాగేశ్వరరావు, హెల్పేజ్ ఇండియా తెలంగాణ ఇంచార్జ్ శ్యామ్ ఉపాధ్యాయులు, విద్యార్థుల యొక్క తాతయ్యలు అమ్మమ్మలు నానమ్మలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఇంటిలో ఉన్నటువంటి అమ్మమ్మలు, నానమ్మలు తాతయ్యలని ఏ విధంగా గౌరవించాలి,వారి యొక్క ప్రాముఖ్యతని వారి యొక్క మలిదశను ఆనందంగా కుటుంబ సభ్యులతో పంచుకునేటట్లుగా మనందరం ప్రవర్తించాలని. ఓల్డ్ ఏజ్ హోం లు లేకుండా చేయాలని పెద్దవారి యొక్క సలహాలు సూచనలతో మంచి మార్గంలో నడవాలని తెలియజేసినారు. సీనియర్ సిటిజన్స్ మన కుటుంబాలలో తరగని ఆస్తులని వారి యొక్క అనుభవాలు మన జీవిత అభివృద్ధికి ఉపయోగించుకోవాలని విద్యార్థిలకి తెలియజేసినారు. తర్వాత విద్యార్థులు యొక్క తాతయ్యలని నానమ్మలను మరియు అమ్మమ్మలను పూలతో పాద పూజ చేసి వారి యొక్క ఆశీర్వాదాలు తీసుకున్నారు.

# హెల్ప్ ఏజ్ ఇండియా వారి ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన శిబిరము



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ ఫిబ్రవరి 7/ అక్షరం న్యూస్ : తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ వారి కార్యాలయంలో హెల్ప్ ఏజ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో వయోవృద్ధులకు సైబర్ నేరాలు మరియు నివారణ చర్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వృద్ధుల యొక్క సైబర్ నేరాలు మరియు వాటి రకాలు సైబర్ నేరాల బారిన పడకుండా ఉండటానికి చర్యలు, ఆన్లైన్ భద్రత కోసం ఉత్తమ పద్ధతులు, ఆర్థిక భద్రత, ఆన్లైన్ మోసాలు, డిజిటల్ అరెస్టు మరియు ఆన్లైన్లో మోసానికి గురి అయితే వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్ 1930కి ఎలా ఫిర్యాదు చేయాలి అనే అంశాలపై హెల్ప్ ఏజ్ ఇండియా నుంచి వచ్చిన శ్యామ్ కుమార్ రాష్ట్ర కోఆర్డినేటర్ ప్రొజెక్టర్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆల్ పెన్షనర్స్ %ఢ% రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం శాఖ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ హెల్ప్ ఏజ్ ఇండియా సంస్థ వారు నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమం వయోవృద్ధులకి ఎంతో ఉపయోగకరం అని అలాగే భద్రాచలం పట్టణంలో ఈ మధ్య జరుగుతున్న సైబర్ నేరాలు డిజిటల్ అరెస్ట్ గురించి సభ్యులకి తెలియజేశారు. అలాగే ఇలాంటి కార్యక్రమా లని వృద్ధులకు ఇంకా నిర్వహించాలి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి కేఏస్ ఎల్ వి ప్రసాద్ కోశాధికారి డి కృష్ణమూర్తి. ఉపాధ్యక్షులు సుబ్బయ్య చౌదరి. మాదిరెడ్డి రామ్మోహనరావు. జిల్లా గౌరవాధ్యక్షులు ఎంవిఎస్ఎస్ నారాయణ. ముత్తయ్య. పంపన సత్యనారాయణ. వీరభద్రరావు, ఐలయ్య. అక్కయ్య. దుర్గాప్రసాద్. విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం. బద్రీనాథ్. అత్యధిక సంఖ్యలో పెన్షనర్లు సీనియర్ సిటియన్స్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# అందాలతో వేడెక్కిస్తున్న మాళవిక శర్మ



మాళవిక శర్మ అంటే తెలియని సినీ అభిమాని ఉండరు. చేసింది తక్కువ సినిమాలే అయినప్పటికీ, తన గ్లామర్‌తో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది ఈ అమ్మడు. మాళవిక శర్మ 1999 జనవరి 26న ముంబైలో జన్మించింది. ఆమె న్యాయవాది కూడా. ఆమె రిజ్వీ లా కాలేజీ నుండి క్రిమినాలజీలో స్పెషలైజేషన్‌తో బ్యాచిలర్ ఆఫ్ లాస్ డిగ్రీని పొందింది. మోడల్‌గా కెరీర్ ప్రారంభించిన మాళవిక శర్మ, ఆ తర్వాత సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టింది. మాళవిక శర్మ ప్రధానంగా తెలుగు, తమిళ సినిమాల్లో నటించింది. ఆమె 2018 లో రవితేజతో కలిసి "నేల టిక్కెట్" చిత్రంలో నటించడం ద్వారా తెలుగు తెరకు పరిచయం అయ్యింది. ఆమె "రెడ్" ,"కాఫీ విత్ కాదల్" ,'హరోం హర , భీమా వంటి చిత్రాలలో నటించింది.అయితే ఈ సినిమాలు బాక్సాఫీస్ పెద్దగా విజయాన్ని నమోదు చేయలేకపోయాయి. దీంతో మాళవిక శర్మ కెరీర్ అనుకున్నంతస్థాయిలో సక్సెస్ కాలేకపోయింది. మాళవిక శర్మ చేతిలో పెద్దగా సినిమాలు లేకపోయినప్పటికీ సోషల్ మీడియాలో మాత్రం చురుకుగా ఉంటుంది.మాళవిక శర్మ ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా తన అభిమానులతో టచ్‌లో ఉంటుంది. ఇదే సమయంలో తన వ్యక్తిగత విషయాలతో పాటు, తన సినిమా విషయాలను సైతం అభిమానులతో సోషల్ మీడియా ద్వారా పంచుకుంటుంది. తన లేటెస్ట్ ఫొటోలను సైతం అభిమానులకు షేర్ చేస్తుంటుంది. తాజాగా మాళవిక శర్మ తన లేటెస్ట్ ఫొటోషూట్‌ను సోషల్ మీడియాలో షేర్ చేసింది.మరోసారి తనదైన హాట్‌నెస్ అభిమానులకు కిక్ ఇచ్చింది. బ్లూ కలర్ ఔట్ ఫిట్‌లో కనిపించి అదరగొట్టింది. లోపల్ బ్రా లేకుండా షట్ ఓపెన్ చేసి మరి తన అందాలను చూపించింది. ఈ ఫొటోలపై నెటిజన్లు పలు రకాలుగా స్పందిస్తున్నారు. పరఫెక్ట్ ఫిగర్ అని కొందరు కామెంట్స్ చేస్తుంటే, అన్ని మాకే చూపిస్తే రేపు పెళ్లి అయిన తర్వాత నీ భర్తకు ఏం చూపిస్తావు అంటూ మరి కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం మాళవిక శర్మ బ్రాలెస్ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి.

## లైగన్‌లో అనవసరంగా నటించా : అనన్య పాండే



రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ కెరీర్‌లో బిగ్గెస్ట్ డిజాస్టర్ 'లైగర్'. ఆ సినిమా ప్రస్తావన తీసుకురావడానికి కూడా అందులో నటించిన నటులు, టెక్నీషియన్స్ సాహసం చేయరు. భారతీయ సినిమా చరిత్రలో మోస్ట్ ట్రోలింగ్ కు గురైన సినిమా ఇది. కాగా ఈ సినిమాతో బాలీవుడ్ యాక్ట్రెస్ అనన్య పాండే తెలుగులో డెబ్యూ చేసింది. ఇది ఆమె ఫస్ట్ పాన్ ఇండియన్ ప్రాజెక్ట్. ఈ సినిమా ప్రమోషన్స్ లో విజయ్, అనన్యల మధ్య కెమిస్ట్రీ చూసి ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీ అంతా షాక్ అయ్యింది. కానీ.. ఈ సినిమా గురించి ఆమె చేసిన కామెంట్స్ ప్రస్తుతం వైరల్‌గా మారాయి. ఇంతకు ఏం జరిగిందంటే..అనన్య పాండే నెపో బేబీ అని ఇండస్ట్రీలోకి రాగానే చాలా విమర్శలను ఎదురుకుంది. కెరీర్ ఆరంభంలో ఆమె స్టోరీ సెలెక్షన్ బెడిసికొట్టడంతో సినీ అభిమానులు రెచ్చిపోయి మరి ట్రోలిం గ్ చేశారు. ఇదంతా ఒక ఎత్తు అయితే.. లైగర్ మరో ఎత్తు.. భారీ అంచనాల మధ్య పూరి జగన్నాథ్ తెరకెక్కించిన ఈ సినిమాకు కరణ్ జోహార్, ఛార్మి నిర్మాతలుగా వ్యవహరించారు. హాలీవుడ్ తోప్ మైక్ టైసన్ నటించాడు. కానీ.. కథ, కథనం, నటన అన్ని తేలిపోయాయి. దీంతో సినిమా అట్టర్ ఫ్లాప్ గా నిలిచింది. తాజాగా అనన్య పాండే తండ్రి, బాలీవుడ్ నటుడు చంకీ పాండే ఓ ఇంటర్వ్యూలో మాట్లాడు తూ.. "అనన్యకు ఈ సినిమా ఆఫర్ వచ్చినప్పుడు అసౌకర్యంగా ఫీలైంది. ఆ పాత్రకు తాను సెట్ కానని, చిన్న పిల్లలా కనిపిస్తానని భావించింది. కన్ఫ్యూజన్ లో ఉండిపోయింది. నా దగ్గరకు వచ్చి 'పాపా.. ఈ పాత్ర చేయడానికి నేను చాలా చిన్నదాన్ని' అని అంది. కానీ ఈ సినిమా చేయమని నేను చెప్పాను. ఇది పెద్ద కమర్షియల్ సినిమా అని, సక్సెస్ అయితే మంచి పేరొస్తుందని ఒప్పించాను" అని అన్నారు. అంతకు ముందు ఓ షోలో అనన్య కూడా మాట్లాడుతూ.. పేరెంట్స్ చెప్పడంతోనే ఈ సినిమా చేశాను అంది. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సినిమా ఫ్లాప్ కావడంతోనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని పలువురు మండిపడుతున్నారు.

# ఫిబ్రవరి నెలలో మామిడి తోటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు...





- **జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి యం.వి మధుసూదన్**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 7 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లాలో మామిడి సాగును 32,105 ఎకరాలలో సాగుచేస్తున్నారు. ప్రధానంగా జిల్లాలో సత్తుపల్లి, వేంసూర్, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, ఎర్రుపాలెం తదితర మండలాల నందు ఎక్కువగా సాగు చేస్తున్నారు. ముఖ్యంగా సాగులో ఉన్న రకాలు బంగినపల్లి , దశేరి, హిమాయత్, తోతపూరి, రసాలు తదితర రకాలను సాగు చేస్తున్నారు.

ప్రస్తుత పరిస్థితులు మరియు క్రితం పరిస్థితులు దృష్ట్యా రైతులలో మరియు వినియోగదారులలో ఈ మామిడి పండ్ల వినియోగం బాగా పెరిగింది. ఎందుకనగా ఈ మామిడి పండ్లలో విలువైన పోషకాలతో పాటు ఖనిజ లవణాలు, విటమిన్లు, పీచు పదార్థం కలదు. తద్వారా రోగ నిరోధక శక్తి పెరిగి కరోనా తో పాటు ఇతర వ్యాధులను వినియోగదారుల శరీరం తట్టుకుంటాయి.ప్రస్తుతం మామిడి పూత నుండి పిందె దశలో ఉన్నది. ఈ సమయములో ఈ క్రింది జాగ్రత్తలు తీసుకోవాల్సినదిగా జిల్లా ఉద్యాన %డ% పట్టు పరిశ్రమ అధికారి శ్రీ యం.వి. మధుసూదన్ తెలిపారు.

1. పూత నుండి పిందె కట్టే దశలో ఉన్నటువంటి తోటలలో నీటి యాజమాన్యం చాలా కీలకం నీటిని తక్కువ మోతాదులో ఇవ్వాలి ఎక్కువ ఇచ్చినట్లయితే తామర పురుగు తేనెమంచు పురుగు బూడిద రోగం సమస్యలు పెరుగుతాయి. 2. కావున 8-15 రోజుల వ్యవధిలలో భూములను పట్టి ఇచ్చుకోవాలి.

3. భూమిలో తేమ ఎక్కువ ఉన్నప్పుడు మామిడి తోటలో గడ్డి దోమ ఎక్కువగా ఉంటుంది దీనివలన ఎలాంటి హాని లేదు.

4. ఈ సమయంలో ప్రధానంగా నాలుగు రకాల సమస్యలు ఉంటాయి %ఝ%) నిక్కుడు పురుగు ( సెమీ లూపర్). %ఎ%) తేనె మంచు పురుగు %ఞ%) తామర %ఽ%) బూడిద రోగం మరియు పక్షి కన్ను తెగులు.5. వీటి నివారణకు 500 లీటర్ల



నీటిలో ఇమిడక్లోప్రిడ్ం ఫిప్రోనేల్ (పోలీసు %వ్ఞ%)ఏ100 గ్రాములుంఏమమెక్టింన్ బెంజోయేట్ ఏ250 గ్రాములుంమారినోఏ1 లీటరుం బొరన్20ఏ500 గ్రాములుంహెక్సకోణాజోలుఏ1 లీటరు. కలిపి చెట్టు అంతా తడిచే విధంగా ఒక్క పిచికారి చేసుకున్నట్లయితే అన్ని రకాల తెగుళ్లు మరియు పురుగుల బెడద తగ్గుతుంది దీనితోపాటు మంచి పిందకట్టు కూడా ఉంటుంది.

### పిందెలు రాలకుండా నీటి తడులు :

మామిడిలో ఏర్పడిన పిందెలు రాలిపోవడం పెద్ద సమస్య. నీటి ఎద్దడి, హార్మోనులు మరియు పోషక లోపాలవల్ల ఇలా జరుగుతాయి. పిందెలు ఏర్పడే దశలో మరియు తిరిగి 15-20 రోజుల వ్యవధిలో నీటి అవకాశమున్న చోట్ల చెట్లకు 2-3 నీటి తడులివ్వడం మంచి ఫలితాలిస్తాయి. దీనివలన పిందెలు రాలడం తగ్గడమే కాకుండా కాయలు పెద్ద సైజులో నాణ్యంగా ఉంటాయి. కాయలకు మంచి ధర వస్తుంది. నీటి సౌకర్యం లేనిచోట చెట్లకు నీటిని ట్యాంకర్లతో తోలినా ఖర్చుకు మించి ఆదాయం వస్తుంది.

### నాణ్యమైన కాయల కోసం ఎరువుల వాడకం :

మామిడిలో పిందెలు ఏర్పడి పేరిగే దశలో చెట్ల సైజును బట్టి 500-100 గ్రా. యూరియా, 500%-%1000 గ్రా. పొటాష్ ఎరువులను 2 కిలోలవేపపిండితో కలిపి ప్రతి చెట్టుకూ వేసుకోవడం వలన కాయలు పెదసైజులో వచ్చి నాణ్యమైన అధిక దిగుబడులు వస్తాయి.

### ఒక సారి చల్లిన మందులను మరోసారి చల్లకండి :

చీడలనివారణలో ఉత్తమ ఫలితాలకోసం వీలైనంత వరకు ఒకసారి చల్లిన మందులను మరోసారి చల్లకూడదు. దీనవలన పురుగులు మందులను తట్టుకొనే శక్తి సంపాదించుకునే అవకాశముంది. అందుకే పైన ఒక్కో సమస్యకు ఒకటి కంటే ఎక్కువ మందులు సిఫార్సు చేయడం జరిగింది.

### సిఫార్సు చేసిన మందులను సిఫార్సు చేసిన మోతాదులోనే వాడాలి :

అధిక ఖర్చులు పెట్టి మందులను కొని పంటపై చల్లినప్పుడు అవి చల్లినప్పుడు అవి మంచి ఫలితాలు ఇవ్వాలంటే తప్పనసరిగా సిఫార్సు చేసిన మోతాదులోనే వాడాలి. ఉపయోగించే మందులను కూడా అధికారులు లేదా నిపుణులు సిఫార్సు మేరకు మందులను అడిగి తీసుకోవాలి. ఇందులో వ్యాపారులప్రమేయం లేకుంటే మంచిది. అధికారులు రైతులు సేవకోసమే పనిచేస్తున్నారనే విషయాన్ని రైతులు గుర్తెరిగి, అధికారులసలహాలు పొందుటకు సంకోచించకూడదు. అవసరమైతే సంబంధిత అధికారులను మరోసారి సంప్రదించి వారి సలహా మేరకు మందులను మార్చుకోవాలని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి యం.వి మధుసూదన్ తెలిపారు.

# ఆయన లేకపోతే తండేల్ లేదు





అక్కినేని నాగ చైతన్య హీరోగా, సాయి పల్లవి హీరోయిన్‌గా నటించిన చిత్రం 'తండేల్'. చందు మొండేటి దర్శకత్వం వహించిన ఈ సినిమాను అల్లు అరవింద్ నిర్మించారు. శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. జాలరి పాత్రలో నాగ చైతన్య కనిపించగా, అతన్ని ప్రేమించే పాత్రలో సాయి పల్లవి నటించారు. గాఢంగా ప్రేమించుకున్న జంట అనూహ్యం ఎడబాటుకు గురి అవుతుంది. ప్రేమికులు తిరిగి ఎలా కలుసుకున్నారనేది 'తండేల్' కథ. ఈ కథలో దేశభక్తిని కూడా దర్శకుడు జోడించారు. సినిమా అద్భుతంగా ఉందని ప్రేక్షకులు కితాబిస్తున్నారు. నాగ చైతన్య, సాయి పల్లవి పోటీపడి నటించారు. మొదటి భాగంలో సాయి పల్లవి ఎమోషన్స్ బాగా పండాయి. అదే విధంగా సాయి పల్లవిని డామినేట్ చేస్తూ నాగ చైతన్య నటించారు. సెంకడాఫ్‌లో సినిమా కాస్తా స్లో ఉందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. అయితే చివర 20 నిమిషాల సినిమాను తన దర్వకత్వంతో కట్టిపడేశాడు చందు మొండేటి.ఇదింతా ఒక ఎత్తు అయితే, దేవి శ్రీ ప్రసాద్ ఇచ్చిన సంగీతం మరో ఎత్తు.



ఈ తండేల్ మూవీకి దేవిశ్రీ సాంగ్స్ బ్యాక్ బోన్‌గా నిలిచారు.ఈ మధ్య కాలంలో దేవిశ్రీ ఇచ్చిన బెస్ట్ సినిమా ఇదే. పుష్ప-2ను మించిన మ్యూజిక్ ఈ తండేల్‌కు దేవీ శ్రీ అందించాడు.ఈ సినిమా విడుదలకు ముందు వరకు దేవి శ్రీ ప్రసాద్‌పై ఎన్నో విమర్శలు వినిపించాయి. ఈ సినిమాకు ఎందుకు దేవి శ్రీ ప్రసాద్‌ను తీసుకున్నారనే కామెంట్స్ తెర మీదకు వచ్చాయి. అయితే ప్రేమకథలకు దేవి శ్రీ ప్రసాద్ ఇచ్చే మ్యూజిక్ మరో లేవల్లో ఉంటుందని చెప్పడంలో ఎటువంటి అనుమానం లేదు. దీంతో దేవిశ్రీ అందించిన మ్యూజిక్ వేరే లెవల్‌లో ఉందని ఆయన లేకుంటే సినిమానే లేదని పలువురు పేర్కొంటున్నారు.

# క్రీడోదయం

## ఫోన్ పోగొట్టుకున్న పాక్ క్రికెటర్ బాబర్ అజామ్



పాకిస్థాన్ వేదికగా ఫిబ్రవరి 19నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానుంది. ఈ ఐసీసీ టోర్నీ కోసం అన్ని జట్లూ ముమ్మరంగా సిద్ధమవుతున్నాయి. ఆతిథ్య పాకిస్థాన్ జట్టు కూడా ప్రాక్టీస్?లో బిజీగా ఉంది. ఈ క్రమంలో పాకిస్థాన్ స్టార్ బ్యాటర్, మాజీ కెప్టెన్ బాబర్ అజామ్?కు చేదు అనుభవం ఎదురైంది. ఇంతకీ ఏం జరిగిందంటే? బాబర్ అజామ్ ఫోన్ పోయింది. ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా అతడు వెల్లడించాడు. "నా ఫోన్ పోయింది. కాంటాక్ట్స్ కూడా పోయాయి. ఫోన్ దొరికిన తర్వాత అందరికీ మళ్లీ అందుబాటులోకి వస్తాను" అంటూ బాబర్ ట్వీట్ చేశాడు. ఛాంపియన్స్ ట్రోఫీకి సన్నద్ధమవుతున్న సమయంలో బాబర్ అజామ్?కు ఈ షాక్ తగిలింది. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం బాబర్ సహా పాకిస్థాన్ జట్టు సన్నద్ధమవుతోంది. లాహోర్?లో వార్మప్ మ్యాచ్?లు ఆడుతోంది. కాగా, ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు సౌతాఫ్రికా, కివీస్?తో కలిసి ముక్కోణపు సిరీస్?లో పాక్ ఆడనుంది. ఈ సిరీస్ ఫిబ్రవరి 8 నుంచి లాహోర్‌లో ప్రారంభం కానుంది. ఈ సిరీస్?లోనూ రాణించాలని పాక్ ప్లేయర్లు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఛాంపియన్స్ ట్రోఫీ బాబర్ అజామ్?కు చాలా కీలకం. ఇటీవల కాలంలో బాబర్ వరుసగా విఫలమవుతున్నాడు. గత నెలలో సౌతాఫ్రికాతో జరిగిన టెస్టుల్లో మూడు హాఫ్ సెంచరీలు మాత్రమే చేశాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో రాణించి జట్టులో తన స్థానాన్ని పదిలం చేసుకోవాలని బాబర్ యోచిస్తున్నారు. ఇందుకోసం తీవ్రంగా శ్రమిస్తున్నాడు. ప్రతిష్టాత్మక ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఆరంభానికి సమయం దగ్గర పడుతోంది. ఫిబ్రవరి 19 నుంచి ఈ మెగా టోర్నీ ప్రారంభం అవ్వనుంది. ఇప్పటికే అన్ని దేశాలు తమ జట్లను ప్రకటించేశాయి. ఫిబ్రవరి 11 వరకు టీమ్ లలో మార్పులు, చేర్పులు చేసుకోవడానికి అవకాశం ఉంది. మరోవైపు, ఈ టోర్నీలో భారత్ మ్యాచ్ లన్నీ దుబాయ్?లోనే జరగనున్నాయి. భారత్ ముందంజ వేస్తే తొలి సెమీఫైనల్ కూడా దుబాయ్?లోనే జరగనుంది. అందులోనూ గెలిస్తే ఫైనల్ కూడా అక్కడే జరుగుతుంది. కాగా, ఫిబ్రవరి 23న భారత్-పాకిస్థాన్ మధ్య మ్యాచ్ జరగనుంది.

## కేఎల్ రాహుల్‌పై సునీల్ గవాస్కర్ విమర్శలు

**జట్టు కోసం ఆడాలని హితవు**



కేఎల్ రాహుల్ మరోసారి వార్తల్లో నిలిచాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి వన్డేలో అతను కేవలం 2 పరుగులు మాత్రమే చేశాడు. అప్పటి నుంచి ఈ ఆటగాడిపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. భారత మాజీ కెప్టెన్ సునీల్ గవాస్కర్ కూడా రాహుల్ పై ఇలాంటి ప్రశ్ననే లేవనెత్తారు. క్రికెట్ అనేది జట్టు ఆట అని, ఇక్కడ మీరు మీ కోసం ఆడాల్సిన అవసరం లేదంటూ గవాస్కర్ కేఎల్ రాహుల్‌కు సలహా ఇచ్చాడు. గవాస్కర్ ప్రకటనను బట్టి చూస్తే, కేఎల్ రాహుల్ జట్టు కోసం కాకుండా తన కోసమే బ్యాటింగ్ చేస్తున్నట్లు అనిపిస్తుంది. రాహుల్ వచ్చిన వెంటనే డిఫెన్సివ్ క్రికెట్ ఆడటం ప్రారంభించాడని గవాస్కర్ కామెంట్రీ సందర్భంగా చెప్పుకొచ్చాడు. 'నువ్వు మరీ రక్షణాత్మకంగా ఉండాల్సిన అవసరం లేదు.' ఇది జట్టు ఆట. నువ్వు అనవసరంగా షాట్ ఆడి అవుట్ అయ్యావు' అంటూ చెప్పుకొచ్చాడు. క్రీజులోకి వచ్చిన తర్వాత రాహుల్ చాలా సమయం తీసుకుంటున్నట్లు కనిపించింది. కానీ, 9వ బంతికి ఆదిల్ రషీద్ బౌలింగ్‌లో అతను ఔటయ్యాడు. రాహుల్ గిల్ తన సెంచరీ పూర్తి చేయాలని కోరుకున్నట్లు అనిపించింది. కానీ, ముందే రాహుల్ ఔటయ్యాడు. తరువాత గిల్ కూడా సెంచరీ సాధించలేకపోయాడు. 87 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద అతని వికెట్ కోల్పోయింది. నాగ్‌పూర్ వన్డేలో కేఎల్ రాహుల్‌కు ప్లేయింగ్ ఎలెవన్‌లో స్థానం ఇవ్వడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. టీం ఇండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ, జట్టులో ప్రధాన వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్. కానీ, కెప్టెన్ రోహిత్, కోచ్ గంభీర్ రాహుల్‌ను వికెట్ కీపర్‌గా ఆడించారంటూ విమర్శలు గుప్పించారు. రాహుల్‌ను ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు పంపారు. అతను విఫలమయ్యాడు. రాహుల్ వైఫల్యం టీం ఇండియాపై పెద్దగా ప్రభావం చూపలేదు. భారత జట్టు ఇంగ్లాండ్‌ను 4 వికెట్ల తేడాతో ఓడించింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 1-0తో ఆధిక్యంలో ఉంది. తదుపరి మ్యాచ్ ఆదివారం జరుగుతుంది.



# తొలి వన్డేలో నువ్వు ఆడుతున్నావ్

## శ్రేయస్‌కు సడెన్‌గా రోహిత్ కాల్..



ఇంగ్లాండ్ తో జరిగిన తొలి వన్డేలో నాలుగో స్థానంలో బ్యాటింగ్ కు దిగి భారత జట్టు విజయంలో శ్రేయస్ అయ్యర్ కీలకపాత్ర పోషించిన సంగతి తెలిసిందే. అయితే నిజానికి తనను ఈ మ్యాచ్ లో ఆడే అవకాశం చాలా లక్కీగా వచ్చిందని చెప్పాడు. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ గాయపడటంతో కెప్టెన్ రోహిత్ శర్మ.. తొలివన్డేకు సిద్ధంగా ఉండమని చెప్పాడని వివరించాడు. అది చాలా సరదాగా జరిగిందని మురిసిపోతూ శ్రేయస్ చెప్పాడు. నిజానికి తొలి వన్డే ముందు రోజు రాత్రి, ఎలాగూ తను తుదిజట్టులో లేనని తెలిసి, మూవీ చూడటంలో శ్రేయస్ మునిగి పోయాడట. ఆ సమయంలో సడెన్ గా రోహిత్ కాల్ చేసి, కోహ్లీ మోకాలిలో వాపు వచ్చిందని, అతను గాయపడటంతో, తొలి వన్డేలో నువ్వు ఆడుతున్నట్లు చెప్పినట్లు పేర్కొన్నాడు. దీంతో వెంటనే టీవీ కట్టేసిన శ్రేయస్ తర్వాతి రోజు మ్యాచ్ కు సిద్ధమయ్యాడు. ఇది చాలా ఫన్నీగా జరిగిందని పేర్కొన్నాడు. ఇలాగే గతేడాది కూడా ఒక సన్నివేశం జరిగిందని గుర్తు చేశాడు. గాయం కారణంగా తనకు విశ్రాంతినిస్తే తన స్థానంలో వచ్చిన ప్లేయర్ సెంచరీ చేశాడని పేర్కొన్నాడు. ఇక తొలి వన్డేలో శ్రేయస్ బ్యాటింగ్ కు దిగినప్పుడు ఇండియా కాస్త ఒత్తిడిలో ఉంది. అప్పటికే ఓపెనర్లు యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ వికెట్లు కోల్పోవడంతో 19/2తో తీవ్రమైన ఒత్తిడిలో నిలిచింది. ఈ దశలో మరో వికెట్ పడిపోతే, ఇంగ్లాండ్ చేతుల్లోకి మ్యాచ్ వచ్చేదే. అయితే ఈ దశలో బ్యాటింగ్ కు దిగిన శ్రేయస్.. ఉగ్రరూపం దాల్చాడు. రావడం రావడంతోనే ఇంగ్లాండ్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. రెండు సిక్సర్లు, తొమ్మిది ఫోర్లతో మెరుపు వేగంతో అర్ధ సెంచరీ సాధించాడు. ఈక్రమంలో 30 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేసుకున్నాడు. ఓవరాల్ గా 59 పరుగులు చేసి జట్టును కాస్త సురక్షిత పరిస్థితుల్లో నిలిపాడు. తన ఇన్నింగ్స్ పై ఆనందం వ్యక్తం చేశాడు. సహజ శైలిలో ఆడుతూ, బంతిని గ్యాపులోకి పంపించానని పేర్కొన్నాడు. మరోవైపు ఇంగ్లాండ్ జట్టులో 140ం వేగంతో బంతులు విసిరే బౌలర్లు ఉన్నారని, అందుకే కాస్త జాగ్రత్తగా ఆడినట్లు పేర్కొన్నారు. ఇక దేశవాళీల్లో ఆడటం తన ఆటతీరును మెరుగుపర్చిందని పేర్కొన్నాడు. గతేడాది మొత్తం దేశవాళీల్లో ఆడటంతో ఫిట్ నెస్ తో పాటు అప్రోచ్ మారిందని చెప్పుకొచ్చాడు. నెట్ లో కూడా కఠోర శ్రమ చేయడం పనికొచ్చిందని వ్యాఖ్యానించాడు. ఇక తొలి వన్డేలో ఇంగ్లాండ్ కు శుభారంభం లభించినా యూజ్ చేసుకోలేకపోయింది. ఓపెనర్లు బెన్ డకెట్, ఫిల్ సాల్ట్ ధాటిగా ఆడటంతో ఒక దశలో 75/0తో నిలిచింది. ఈ దశలో సాల్ట్ ను శ్రేయస్ రనౌట్ చేయడం మ్యాచ్ ను మలుపు తిప్పింది. ఆ తర్వాత వరుస విరామాల్లో భారత పేసర్లు వికెట్లు తీయడంతో మ్యాచ్ ఇండియా చేతుల్లోకి వచ్చింది. అయితే తను రనౌట్ గురించి ఆలోచించలేదని తెలిపాడు. సాల్ట్ కొట్టిన బంతిని బౌండరీకి వెళ్లకుండా అడ్డుకుని, వెంటనే కీపర్ వైపు బంతిని విసిరానని పేర్కొన్నాడు. అయితే మూడో పరుగుకు ప్రయత్నించి అయ్యర్ త్రోకు సాల్ట్ రనౌటయ్యాడు. అక్కడి నుంచి ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ కుదుపునకు గురై, కేవలం 248 పరుగులకే ఆలౌటైంది. భారత్ టార్గెట్ ను 38.4 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి ఛేదించింది. వన్ డౌన్ బ్యాటర్ శుభమాన్ గిల్ (87) తుదికంటా నిలిచి జట్టును విజయం దిశగా నడిపించాడు. ఈ విజయంతో మూడు వన్డేల సిరీస్ లో 1-0తో ఇండియా ఆధిక్యంలో ఉంది. తర్వాత వన్డే ఈనెల 9న కటక్ లో జరుగుతుంది.

# గంభీర్‌తో రోహిత్ మంతనాలు..



ఇంగ్లాండ్ తో జరుగుతున్న మూడు వన్డేల సిరీస్ లో తొలి మ్యాచ్ లో గెలిచి భారత్ శుభారంభం చేసిన సంగతి తెలిసిందే. నాగపూర్ లో జరిగిన ఈ మ్యాచ్ లో నాలుగు వికెట్లతో గెలిచింది. శుభమాన్ గిల్, శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్ అర్ధ సెంచరీలతో సత్తా చాటడంతో సునాయాసంగా ఇండియా విజయం సాధించింది. ఈ మ్యాచ్ లో గెలవడంతో ఈనెల 19 నుంచి జరిగే ఐసీసీ చాంపియన్స్ టోర్నీ సన్నాహకాలను మెరుగ్గా ప్రారంభించినట్లు అయింది. ఇక మ్యాచ్ ముగిశాక భారత కెప్టెన్ రోహిత్ శర్మ, హెడ్ కోచ్ గౌతం గంభీర్ ఏదో దీర్ఘంగా మాట్లాడుకుంటూ కనిపించారు. గంభీర్ ఏదో అడుగుతూ సీరియస్ గా హిట్ మ్యాన్ వైపు చూస్తుంటే, రోహిత్ అతనికి వివరణ ఇస్తున్నట్లు కనిపిస్తోంది. సోషల్ మీడియాలో ఈ సంఘటనకు సంబంధించిన క్లిప్పింగ్ వైరలైంది. ఈ వీడియోపై తమదైన శైలిలో కామెంట్లు పెడుతూ, లైకులు, షేర్లు చేస్తున్నారు. ఇక 51 సెకండ్లపాటు ఉన్న ఈ వీడియలో గంభీర్, రోహిత్ ఏం మాట్లాడారో అర్ధం కావడం లేదు. కానీ, మ్యాచ్ కు సంబంధించిన విషయాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఇక ఎన్నో ఆశలతో నాగపూర్లోకి అడుగు పెట్టిన అభిమానులను రోహిత్ మరోసారి నిరాశ పర్చాడు. కేవలం రెండు పరుగులు మాత్రమే చేసి పెవిలియన్ కు చేరాడు. గతేడాది ద్వితీయార్థం నుంచి బంగ్లాదేశ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలతో జరిగిన టెస్టు సిరీస్ లలో రోహిత్ విఫలమయ్యాడు. ప్రతిష్టాత్మక చాంపియన్స్ ట్రోఫీ వరకైనా గాడిన పడతాడని ఆశించిన అభిమానులకు చుక్కెదురైంది. ఈ సిరీస్ లో తను సత్తా చాటడం అత్యవసరం. లేకపోతే చాలా ఒత్తిడితో మెగాటోర్నీలో బరిలోకి దిగాల్సి ఉంటుంది. అక్కడా విఫలమైతే తన అంతర్జాతీయ కెరీర్ కు ఎండ్ పడే అవకాశముంది. ప్రత్యేకమైన వ్యూహంతోనే అక్షర్ పటేల్ ను బ్యాటింగ్ ఆర్డర్లో ముందు పంపించామని మ్యాచ్ అనంతరం రోహిత్ తెలిపాడు. స్పిన్నర్లు బౌలింగ్ చేస్తున్న వేళ ఇద్దరు లెఫ్టాండర్లు ఉండాలని భావించామని, అందుకే అక్షర్ ను ముందు పంపించామని పేర్కొన్నాడు. తనకు అప్పగించిన పనిని అద్భుతంగా అక్షర్ పూర్తి చేశాడని, అయ్యర్ వికెట్ కోల్పోయి జట్టు ఒత్తిడిలో ఉన్న టైంలో తను అద్భుతంగా ఆడాడని కితాబిచ్చాడు. గిల్, అక్షర్ కలిసి సెంచరీ భాగస్వామ్యంతో జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన సంగతి తెలిసిందే. ఇక చాలాకాలం తర్వాత వన్డేలు ఆడామని, తొలి మ్యాచ్ లోనూ శుభారంభ దక్కడంపై రోహిత్ ఆనందం వ్యక్తం చేశాడు. ఆరంభంలో ఇంగ్లాండ్ జోరుమీదున్నప్పటికీ, తాము పుంజుకున్నామని పేర్కొన్నాడు. ఇక చాంపియన్స్ ట్రోఫీకి వెళ్లడానికి తాము సిద్ధంగా ఉన్నామని, ఇదే తరహా ఆటతీరును ప్రదర్శించాలని సహచరులకు సూచించాడు. తొలి వన్డేలో గెలిచిన భారత్ 1-0తో ఆధిక్యంలో నిలిచింది. రెండో వన్డే కటక్ వేదికగా ఆదివారం జరుగుతుంది.

## స్మిత్ కెరీర్‌లో 36వ టెస్ట్ సెంచరీ

ఆస్ట్రేలియా కెప్టెన్ స్టీవ్ స్మిత్ మరోసారి సెంచరీతో చెలరేగాడు. లేటు వయసులో రికార్డులు బ్రేక్ చూస్తూ.. దిగ్గజాలకు బిగ్ షాక్ ఇస్తున్నాడు. గాలేలో జరుగుతున్న రెండో టెస్టులో స్మిత్ 191 బంతుల్లో సెంచరీ చేశాడు. స్మిత్ కెరీర్‌లో ఇది 36వ టెస్ట్ సెంచరీ. గాలెలో జరిగిన తొలి టెస్టులో స్మిత్ కూడా సెంచరీ సాధించాడు. అతను ఇన్నింగ్స్‌లో 141 పరుగులు చేశాడు. ఈ సెంచరీతో స్టీవ్ స్మిత్ అనేక కీలక మైలురాళ్లను సాధించాడు. టెస్టుల్లో సెంచరీలు సాధించిన వారిలో రాహుల్ ద్రవిడ్, జో రూట్‌లను సమం చేశాడు. ఈ ఇద్దరు దిగ్గజాలు టెస్టుల్లో 36 సెంచరీలు సాధించారు. ఇది మాత్రమే కాదు, స్మిత్ ఇప్పుడు అత్యధిక అంతర్జాతీయ సెంచరీలు చేసిన రోహిత్‌ను సమం చేశాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అతను 48 సెంచరీలు చేశాడు. ఇండియా-ఆస్ట్రేలియా సిరీస్‌కు ముందు స్టీవ్ స్మిత్ సెంచరీ కోసం ఆరాటపడ్డాడు. ఈ ఆటగాడు 12 టెస్టుల్లో ఒక్క సెంచరీ కూడా చేయలేదు. స్మిత్ సెంచరీ 32 వద్దే నిలిచిపోయింది. కానీ, భారత్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో అతను ఫామ్‌లోకి వచ్చాడు. అప్పటి నుంచి ఈ ఆటగాడు గత ఐదు టెస్ట్ మ్యాచ్‌లలో నాలుగు సెంచరీలు చేశాడు. ఈ ఆటగాడు 50 రోజుల్లో 32 నుంచి 36 టెస్ట్ సెంచరీలను చేరుకున్నాడు. ఈ సెంచరీతో స్టీవ్ స్మిత్ రికీ పాంటింగ్, అలన్ బోర్డర్ వంటి దిగ్గజాలను అధిగమించాడు. ఆసియా గడ్డపై అత్యధిక సెంచరీలు చేసిన ఆస్ట్రేలియా ఆటగాడిగా అతను నిలిచాడు. ఈ ఆటగాడు ఆసియాలో ఆడిన 43 ఇన్నింగ్స్‌లలో 7 సెంచరీలు చేశాడు. ఆసియాలో బోర్డర్ 6 సెంచరీలు, పాంటింగ్ 5 సెంచరీలు సాధించారు. ఆసియాలో అత్యధిక పరుగులు చేసిన ఆస్ట్రేలియా ఆటగాడిగా స్టీవ్ స్మిత్ నిలిచాడు. అతను 1889 పరుగులు చేసిన రికీ పాంటింగ్‌ను అధిగమించాడు. ఆస్ట్రేలియాలో తన టెస్ట్ కెరీర్‌లో స్టీవ్ స్మిత్ అత్యధికంగా 18 సెంచరీలు చేశాడు. ఇది కాకుండా, అతను ఇంగ్లాండ్‌లో 8 టెస్ట్ సెంచరీలు చేశాడు. ఈ లెజెండ్ శ్రీలంకలో 4 సెంచరీలు చేశాడు. భారత గడ్డపై స్మిత్ 3 సెంచరీలు చేశాడు. అతను న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్‌లలో ఒక్కొక్క సెంచరీ సాధించాడు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609